RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY



సంపుటి :18 | సంచిక : 279 | సంపాదకులు : కంచర్ల సందీప్ కుమార్ | ప్రచురణ : విశాఖపట్నం | 15-8- 2026 | పేజీలు : 8 | వెల : 2/- రూ ॥

VOLUME: 18 | ISSUE : 279 | EDITOR:KANCHERLA SANDEEP KUMAR | PUBLISHED: VISAKHAPATNAM | 15-8-2026 | PAGES: 8 | PRICE : 2/- RS

### స్వాతంత్ర్య దినోత్సవం ముందురోజు..

## దిల్లీలో పలు ప్రాంతాలకు బాంబు బెదిరింపులు

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**



స్వాతంత్ర్య దినోత్సవానికి ముందురోజు దేశరాజధాని దిల్లీలో బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. దిల్లీ హైకోర్టు, ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సహా ఇతర ప్రాంతాలకు శుక్రవారం బెదిరింపు మెయిల్ వచ్చింది. ఖలిస్థాన్ పేరిట దీనిని పంపినట్లు పోలీసు వర్గాలు

తరువాయి 2లో..

## భారత్‌కు రానున్న ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**



ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. సెప్టెంబర్‌లో దిల్లీలో జరిగే బ్రిక్స్ సదస్సుకు ఆయన హాజరు కానున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్న వేళ భారత్ అధ్యక్షతన జరిగే అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్టోబర్ 2024లో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర

తరువాయి 2లో..

## వ్యక్తిగత దూషణలొద్దు.. వారి ట్రాప్‌లో పడొద్దు

### పవన్ దిశానిర్దేశం

**అమరావతి, సిటిజన్ టైమ్స్**



సోషల్‌మీడియాలో విభిన్నమైన అంశాలపై మాట్లాడే సమయంలో, పోస్టులు పెట్టేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తమ పార్టీ శ్రేణులకు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. అనవసర విషయాలపై ఇష్టానుసారం భాషను ఉపయోగించడం మంచిది కాదన్నారు. ప్రసార

తరువాయి 2లో..



### 58 ఆధునిక అగ్నిమాపక వాహనాలను

## ప్రారంభించిన సీఎం చంద్రబాబు..

- రూ.40 కోట్ల విలువైన 58 అధునాతన ఫైర్ వాహనాలకు జెండా ఊపిన సీఎం చంద్రబాబు
- వీటిలో ఫైర్ ఫైటింగ్ వాహనాలు, వాటర్ బౌజర్లు, క్విక్ రెస్పాన్స్ వెహికల్స్ ఉన్నాయి
- మూడు దశల ఆధునీకరణ ప్రణాళికలో భాగంగా రెండో విడతలో ఈ వాహనాల కొనుగోలు
- ప్రమాదాలకు వేగంగా స్పందించి ఆస్తి, ప్రాణనష్టాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం

**అమరావతి, సిటిజన్ టైమ్స్**

ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాజధాని అమరావతిలోని సీడ్ యాక్సెస్ రోడ్డులో శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.40 కోట్ల విలువైన 58 అధునాతన అగ్నిమాపక వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రంలో అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు మరింత వేగంగా, సమర్థవంతంగా స్పందించడమే లక్ష్యంగా ఈ ఆధునికీకరణ చేపట్టారు. కొత్తగా

తరువాయి 2లో..



## నేపాల్‌కు అగ్నిపథ్ సెగలు!

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

జెన్-జీ ఆందోళనలతో ఏకంగా అధికార పీఠమే కదిలిన నేపాల్‌కు ఇప్పుడు మరో తలనొప్పి ఎదురైంది. పొఖారాలో గత కొద్ది రోజులుగా మాజీ గూర్ఖా సైనికులతో పాటు పెద్ద ఎత్తున యువత నిరసనలకు దిగారు. భారత ఆర్మీలోకి మళ్లీ నేపాలీ యువకులను పంపించాలనేదే వారి ప్రధాన డిమాండ్. ఇంతకీ వారి ఆందోళనకు కారణమేంటి? అసలు భారత సైన్యంలో నేపాలీలు ఎందుకు ఉన్నారు? ఈ నియామకాలపై 'అగ్నిపథ్' ఎలాంటి ప్రభావం చూపించిందో తెలుసుకుందాం..!

**అగ్నివీరులమే అవుతామంటూ..**

భారత ఆర్మీ చీఫ్ ధీరజ్ సేథ్ ఈ నెల 16న కాఠ్‌మాండూలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పొఖారాలో ఈ ఆందోళనలు మొదలయ్యాయి. అగ్నిపథ్ కింద భారత సైన్యంలోకి నేపాలీ యువతను తీసుకునేలా చర్చలు జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతకొంతకాలంగా రాజకీయ అస్థిరతను ఎదుర్కొంటోన్న ఈ హిమాలయ దేశంలో.. ప్రస్తుతం ఉపాధి అవకాశాలు గణనీయంగా తగ్గాయి. దీంతో పొట్టకూటి కోసం వీరు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే, ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా.. గల్ఫ్‌లో ఉద్యోగం కంటే భారత సైన్యంలో పనిచేయడమే చాలా ఉత్తమమని వారు భావిస్తున్నారు. అందుకే అగ్నివీరులుగా తమకు అవకాశం కల్పించేలా చూడాలని అక్కడి యువత డిమాండ్ చేస్తోంది. మరోవైపు, గతంలో భారత సైన్యంలో పనిచేసిన తమకు గుర్తింపుతో పాటు హక్కులు, ప్రయోజనాలు కల్పించాలని తమ ప్రభుత్వాన్ని కోరుతూ గూర్ఖా మాజీ సైనికులు సైతం ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు.

**200 ఏళ్ల కిందటే ఒప్పందం..**

భారత సైన్యంలో సేవలందిస్తున్న ఏకైక విదేశం నేపాల్. 200 ఏళ్ల కంటే ముందే జరిగిన ఓ ఒప్పందం కారణంగా..

తరువాయి 2లో..

## రాహుల్ గాంధీకి భారీ ఊరట..

### సావర్కర్ వ్యాఖ్యల కేసు కొట్టేసిన సుప్రీం

- క్రిమినల్ కేసు, దిగువ కోర్టు సమన్లు రద్దు
- యూపీ ప్రభుత్వం అనుమతి తీసుకోలేదని గుర్తించిన సుప్రీం
- 2022 భారత్ జోడో యాత్రలో రాహుల్ వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

సావర్కర్‌పై వ్యాఖ్యలకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై కొనసాగుతున్న క్రిమినల్

తరువాయి 2లో..



### పార్లమెంట్ సెషన్‌లో ఎదురుదెబ్బ..

## దిద్దుబాటు చర్యల్లో మోదీ సర్కార్!

- కీలక బిల్లులను ఆమోదింపజేసుకోలేకపోయిన మోదీ సర్కార్
- ఎఫ్‌సీఆర్‌ఏ, డీలిమిటేషన్ బిల్లులపై వెనక్కి తగ్గిన కేంద్రం
- ప్రతిపక్షాల ఐక్యతతో బీజేపీ ఆత్మరక్షణలో పడిందన్న విశ్లేషణలు
- దిద్దుబాటు చర్యల్లో భాగంగా యూపీ ఎన్నికలపై మోదీ, షా ప్రత్యేక దృష్టి

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కీలక బిల్లులను ఆమోదింపజేసుకోవడంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి అనూహ్యంగా ఎదురుదెబ్బ

తరువాయి 2లో..

### రేషన్ కార్డులపై


## 'స్మార్ట్' రాజకీయం..

- మోదీ ఫొటో ఎందుకు లేదంటూ బీజేపీ ఫైర్!
- ఆగస్టు 15న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- సంగారెడ్డిలో కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- కార్డుపై రేవంత్, ఉత్తమ్ ఫొటోలు మాత్రమే
- మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ ఆగ్రహం
- కేంద్రం బియ్యం ఇస్తున్నప్పుడు ప్రధాని ఫొటో ఎందుకు లేదని ప్రశ్న

**తెలంగాణ, సిటిజన్ టైమ్స్**

తెలంగాణలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధమైంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న సంగారెడ్డి వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు కార్డులు పంపిణీ చేయనున్నారు. అయితే పంపిణీకి ముందే కార్డులపై రాజకీయ వివాదం

తరువాయి 2లో..



## ఎడిటోరియల్

### జనసేన సొంతంగా దిగితే...

# ఏ పార్టీకి షాక్ ?

ఏపీ రాజకీయాలు ప్రస్తుతం కూటమి వర్సెస్ వైసీపీగా సాగుతున్నాయి. మూడవ పక్షం అన్నది అయితే లేదు, విపక్ష మైదానంలో అంతా ఖాళీగానే ఉంది. కూటమి పట్ల వ్యతిరేకత వస్తే కచ్చితంగా అది వైసీపీకి టర్న్ అయ్యే చాన్స్ ఉంది. వైసీపీ ధీమా కూడా అదే అని అంటున్నారు. అయితే ఏపీలో ఎన్నికలు జరిగేందుకు ఇంకా మూడేళ్ళ దాకా సమయం ఉంది. అదే సమయంలో జాతీయ రాజకీయాలు శర వేగంగా మారుతున్నాయి. వాటిని బట్టే ఏపీ రాజకీయాలు అని అంటున్నారు. మరి ఏపీలో 2029 ఎన్నికల్లో ఏమి జరుగుతుంది అంటే ఇపుడే చెప్పలేరు కానీ ఏమైనా జరగవచ్చు అన్న విశ్లేషణలు అయితే ఉన్నాయని అంటున్నారు. ఏపీలో అటు టీడీపీ ఉంది, ఇటు వైసీపీ ఉంది. మధ్యన మరో కీలక పార్టీగా జనసేన ఉంది. జనసేన 2014 నుంచి చూస్తే ఏపీ రాజకీయాల్లో నిర్ణేతగా ఉంటోంది. ఆ పార్టీ ఏ వైపు మొగ్గు చూపితే అక్కడ విజయం దక్కుతోంది. విడిగా పోటీ చేస్తే వైసీపీకి భారీ రాజకీయ లాభం కలుగుతోంది. ఇది 2019 ఎన్నికలలో రుజువు అయింది. అయితే 2024 ఎన్నికల్లో మాత్రం ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకూడదని పవన్ భావించి కూటమి కట్టడం వెనక తన వంతుగా ఎంతగానో కృషి చేశారు. ఆ విషయం ఆయన పదే పదే చెప్పారు కూడా. ఇక జనసేన కూటమిగానే మరో పదిహేనేళ్ళ పాటు కొనసాగాలని చూస్తోంది. ఆ మధ్య దాకా పవన్ ఇదే విషయాన్ని బహిరంగ వేదికల మీద కూడా గట్టిగా చెప్పారు. ఎందుకంటే ఏపీలో ఒకే ప్రభుత్వం ఉంటే రాజకీయ స్థిరత్వం ఉంటే అభివృద్ధి శర వేగంగా సాగుతుంది అన్నది పవన్ ఆలోచనగా అంటున్నారు. అయితే జనసేనలోనూ ఆ పార్టీని అభిమానించే వర్గంలోనూ ఒక బలమైన సామాజిక వర్గంలోనూ అయితే జనసేన నుంచి పవన్ సీఎం క్యాండిడేట్ గానే చూస్తున్నారు. ఆ కోరిక 2024లో ఎటూ తీరలేదు కాబట్టి 2029 ఎన్నికల్లో అయినా తీరుతుందని భావిస్తున్నారు. అలా జరగాలని కోరుకుంటున్నారు. మరి కూటమిలో ఉంటే అది జరిగే పనేనా అన్నది మరో చర్చ. ఇక జనసేన ఒక వేళ అనివార్యం అయితే ఒంటరిగా పోటీ చేయాలని సూచించే వారు కూడా ఉన్నారు. ఇప్పటికైతే ఆ దిశగా ఏమీ నిర్ణయం తీసుకోకపోవచ్చు కానీ పరిస్థితులు రాజకీయాల్లో ఎలాగైనా మారవచ్చు కాబట్టి ఒక వేళ సోలోగా జనసేన 2029 ఎన్నికల్లో బరిలోకి దిగితే ఎలా ఉండొచ్చు అన్న దాని మీద ఆ పార్టీ అభిమానులతో పాటు రాజకీయ విశ్లేషకులలోనూ పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. జనసేన ఒంటరిగా పోటీ చేస్తే కనుక 2019 ఫలితాలు అయితే రిపీట్ కావని అంటున్నారు. అంటే టీడీపీ ఓట్లు చీలి వైసీపీ 151 సీట్లు సాధించి భారీగా లాభపడే సీన్ అయితే ఉండదని అంటున్నారు. దానికి కారణం జనసేన అధికారంలో కూడా ఉంది. ఆ విధంగా ఆ పార్టీ బలపడుతోంది. అంతే కాదు ఒంటరిగా పోరు అంటే అనేక మంది ఈసారి పోటీకి వస్తారు. ప్రత్యేకించి ఉభయ గోదావరిలోనే కాదు ఉత్తరాంధ్రాలోనూ ఆ ప్రభావం గణనీయంగా ఉండొచ్చు అని అంటున్నారు. దాంతో పాటు బలమైన ఒక సామాజిక వర్గం నూరు శాతం అండగా ఉండే పరిస్థితి ఉంటుందని అంటున్నారు. అందువల్ల జనసేన బాగానే సీట్లు రాబట్టవచ్చు అని 2029 లో ఏ ప్రభుత్వం ఏపీలో ఏర్పడాలన్నా కూడా జనసేన కీలకం అవుతుందని కూడా రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇక ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలడం కూడా ఖాయమని అంటున్నారు. జనసేన కనుక కూటమిలో ఉంటూ పోటీకి దిగితే నూరు శాతం ఆ ఓటింగ్ వైసీపీకే పడుతుంది. కానీ జనసేన సోలోగా దిగితే మాత్రం ఓట్లు చీలిపోతాయి. ఆ విధంగా టీడీపీకి కూడా రాజకీయ లాభం ఉండొచ్చు అని ఒక వేళ ఏ మాత్రం అయినా సీట్లు కొంత తగ్గినా ప్రభుత్వం ఏర్పాటుకు ఇబ్బంది ఉండదని కూడా అంటున్నారు. అయితే భారీ నష్టం ఎవరికి అంటే కచ్చితంగా వైసీపీకే అని అంటున్నారు. వైసీపీ ఇప్పుడిపుడే ఉత్తరాంధ్రా ఉభయ గోదావరి జిల్లాలలో పుంజుకుంటోంది. జనసేన కనుక సోలో ఎంట్రీ ఇస్తే మాత్రం ఆ ఓట్లు తిరిగి జనసేనకు వెళ్తాయని టీడీపీ బలమున్న చోట ఆ పార్టీ లాభం పొందుతుందని విశ్లేషిస్తున్నారు. ఆ నేపథ్యంలో రాయలసీమ వంటి హార్డ్ కోర్ రీజియన్ లోనే వైసీపీ ప్రభావం ఎక్కువగా చూపించగలుతుందని విశ్లేషిస్తున్నారు. అది ఏపీలో అధికారాన్ని చేపట్టడానికి సరిపడా సీట్లను అందించలేదని కూడా అంటున్నారు. మొత్తానికి మరో మూడేళ్లలో జరిగే ఏపీ ఎన్నికల్లో ఏమైనా జరగాచ్చు అని అంటున్నారు.

### 58 ఆధునిక అగ్నిమాపక వాహనాలను

# ప్రారంభించిన సీఎం చంద్రబాబు..

సమకూర్చిన ఈ వాహనాల్లో గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో సేవలు అందించేందుకు 25 అధునాతన ఫైర్ ఫైటింగ్ వాహనాలు, భారీ ప్రమాదాల సమయంలో నిరంతరాయంగా నీటిని సరఫరా చేసేందుకు 14,000 లీటర్ల సామర్థ్యం గల 20 వాటర్ బౌజర్లు ఉన్నాయి. వీటితో పాటు ఇరుకైన, రద్దీ ప్రదేశాల్లోకి వేగంగా చేరుకునేందుకు 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ వాహనాలను కూడా అందుబాటులోకి తెచ్చారు. ఈ వాహనాలను 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేశారు. అగ్నిమాపక శాఖను ఆధునికీకరించేందుకు ప్రభుత్వం మొత్తం మూడు దశల్లో రూ.252.86 కోట్లతో ప్రణాళికను అమలు చేస్తోంది. తొలి దశలో భాగంగా ఇప్పటికే రూ.33 కోట్లతో 65 వాహనాలను అందుబాటులోకి తీసుకురాగా, తాజా ప్రారంభోత్సవం రెండో దశకు చెందింది. మూడో దశలో మరిన్ని వాహనాలతో పాటు అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయనున్నారు. వాహనాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 17 కొత్త ఫైర్ స్టేషన్ల నిర్మాణం, 36 పాత స్టేషన్ల ఆధునికీకరణ పనులు కూడా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు వాహనాల పనితీరు, ప్రత్యేకతలను ముఖ్యమంత్రికి వివరించారు. ప్రమాదాలకు త్వరితగతిన స్పందించి, ప్రాణ, ఆస్తినష్టాన్ని నివారించడమే లక్ష్యంగా ఈ ఆధునికీకరణ చేపట్టినట్లు వారు తెలిపారు.

# నేపాల్‌కు 'అగ్నిపథ్' సెగలు...

నేపాలీలు మన ఆర్మీలో సుదీర్ఘంగా కొనసాగారు. 1814-1816 మధ్య ఆంగ్లో-నేపాల్ యుద్ధం జరిగింది. ఆ సమయంలో గూర్ఖా సైనికుల శౌర్యానికి ముగ్ధుడైన ఈస్ట్ ఇండియా కంపెనీ జనరల్ డేవిడ్ ఆక్టర్లోని.. బ్రిటిష్ సైన్యంలో గూర్ఖా సైనికులను నియమించుకునేలా ఒప్పందం చేసుకున్నారు. అలా యుద్ధం ముగియడానికి ముందే 1815 ఏప్రిల్‌లో భారత గడ్డపై గూర్కా సైనికుల బెటాలియన్ ఏర్పడింది. అప్పటి నుంచి ఈ సంప్రదాయం కొనసాగగా.. బ్రిటన్ నుంచి రాజకీయ మద్దతు, దౌత్య ప్రయోజనాల కోసం నేపాల్ పాలకులు కూడా దాన్ని అంగీకరిస్తూ వచ్చారు. 1947లో భారత్‌కు స్వాత్రంత్యం లభించిన తర్వాత.. బ్రిటన్, భారత్, నేపాల్ మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. బ్రిటిష్, భారత సైన్యంలో గూర్ఖా సైనికుల నియామకాలు కొనసాగించడమే దీని ప్రధాన ఉద్దేశం. ఇలా విదేశీ సైన్యంలో సేవలందించిన నేపాలీ సైనికులకు పింఛన్లు, పదవీ విరమణ ప్రయోజనాలు కూడా ఆయా దేశాలే అందించాల్సి ఉంటుంది. ఒప్పందంలో భాగంగా నాలుగు గూర్ఖా రెజిమెంట్లు యూకేకు వెళ్లగా.. ఆరు స్వతంత్ర భారత్‌కు లభించాయి. ఆ తర్వాత గూర్ఖా రైఫిల్స్ పేరుతో మరో దళాన్ని కూడా భారత్ ఏర్పాటు చేసింది. ప్రస్తుతం దాదాపు 35వేల మంది నేపాలీ సైనికులు భారత ఆర్మీలో పనిచేస్తున్నారు. అలాగే, 1.32లక్షల మంది మాజీ సైనికులున్నారు.

**'అగ్నిపథ్' పేరు చెప్పి అడ్డుకుని..**

అయితే, 2020 కొవిడ్ మహమ్మారి కారణంగా భారత సైన్యంలోకి నేపాలీల నియామకాలు నిలిచిపోయాయి. ఆ తర్వాత 2022లో కేంద్ర ప్రభుత్వం 'అగ్నిపథ్' పథకాన్ని తీసుకొచ్చింది. దీంతో ఈ నియామక ప్రక్రియను పునరుద్ధరించేందుకు నేపాల్ ప్రభుత్వం అనుమతించలేదు. ఈ పథకం 1947 నాటి త్రైపాక్షిక ఒప్పందం నిబంధనలకు అనుగుణంగా లేదని పొరుగు దేశం వాదించింది. సైన్యంలోని నిబంధనలను మార్చినప్పుడు తమ అభిప్రాయాలను తీసుకోలేదని ఆరోపించింది. దీన్ని భారత్ ఆనాడే తోసిపుచ్చింది. అది తమ ప్రభుత్వ విధానమని తేల్చిచెప్పింది. అలా ఈ విభేదాల కారణంగా భారత సైన్యంలో నేపాలీల నియామకాలు ఆగిపోయాయి. అయితే, ఈ నిర్ణయం కారణంగా స్వదేశంలో నేపాల్ ప్రభుత్వానికి వ్యతిరేకత ఎదురైంది. భారత సైన్యంలో నియామకాలు కొనసాగినప్పుడు.. గూర్ఖా సైనికుల జీతభత్యాలు, ఇతర పరిహారం కింద ఏటా రూ.1000 కోట్ల మొత్తం నేపాల్ ఆర్థిక వ్యవస్థలోకి వెళ్లేది. ఇప్పుడు ఆ నిధులు ఆగిపోయాయి. దీనికి తోడు అస్థిరత కారణంగా స్వదేశంలో ఉద్యోగ అవకాశాలు దొరకట్లేదు. ఈ క్రమంలోనే నేపాల్‌లో ఆందోళనలు వెల్లువెత్తాయి.

# రాహుల్ గాంధీకి భారీ ఊరట..

పరువునష్టం కేసును సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. కేసు కొనసాగించేందుకు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా తీసుకోవాల్సిన అనుమతి పొందలేదని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగు ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు తీర్పు ఇచ్చింది. అవసరమైన ప్రభుత్వ అనుమతి లేకుండా కేసు కొనసాగించలేమని పేర్కొంటూ రాహుల్ గాంధీ పిటిషన్‌ను అనుమతించింది. దీంతో దిగువ కోర్టు జారీ చేసిన సమన్లను కూడా రద్దు చేసింది. 2022లో మహారాష్ట్రలో సాగిన భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ సావర్కర్‌పై వ్యాఖ్యలు చేశారు. సావర్కర్ బ్రిటీషర్లకు సేవకుడిగా వ్యవహరించారని, బ్రిటీష్ ప్రభుత్వం నుంచి పెన్షన్ తీసుకునేవారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై న్యాయవాది నృపేంద్ర పాండే దిగువ కోర్టును ఆశ్రయించారు. రాహుల్ వ్యాఖ్యలు పరువునష్టం కలిగించడంతో పాటు వర్గాల మధ్య విభేదాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదు చేశారు. దీంతో దిగువ కోర్టు ప్రాథమికంగా కేసు విచారణకు అర్హమైనదేనని భావించింది. భారతీయ శిక్షాస్మృతిలోని 153ఏ, 505 సెక్షన్ల కింద రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. అయితే సుప్రీంకోర్టు విచారణలో కీలక లోపం బయటపడింది. ఈ సెక్షన్ల కింద కేసు కొనసాగించేందుకు అవసరమైన ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ అనుమతి తీసుకోలేదని తేలింది. దీంతో ఆ లోపాన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు మొత్తం క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను రద్దు చేసింది.

### పార్లమెంట్ సెషన్‌లో ఎదురుదెబ్బ..

# దిద్దుబాటు చర్యల్లో మోదీ సర్కార్!

తగిలింది. ఎఫ్‌సీఆర్ఏ, డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ వంటి కీలక బిల్లుల విషయంలో ముందుకు వెళ్లలేకపోవడంతో బీజేపీ నాయకత్వం ఆత్మరక్షణలో పడినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో నష్ట నివారణ చర్యలకు దిగిన ప్రధాని మోదీ, త్వరలో పార్టీలోనూ, కేంద్ర కేబినెట్‌లోనూ మార్పులకు శ్రీకారం చుట్టనున్నారని తెలుస్తోంది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్ఏ) సవరణ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అంతర్జాతీయంగానూ ఒత్తిడి రావడంతో కేంద్రం ఈ బిల్లును ప్రస్తుతానికి పక్కనపెట్టినట్లు సమాచారం. మరోవైపు, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ తీర్మానం చేయడంతో, ఈ బిల్లుకు పరోక్షంగా మద్దతివ్వాలనుకున్న డీఎంకే కూడా పునరాలోచనలో పడింది. ఇది కూడా కేంద్రానికి ప్రతికూలంగా మారింది. కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలతో ప్రతిపక్షాలు మరింత బలం పుంజుకుని ఉభయ సభలను స్తంభింపజేశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో హోంమంత్రి అమిత్ షా పార్లమెంటుకు రాకపోవడం, ప్రధాని మోదీ తన కార్యాలయానికే పరిమితం కావడంతో బీజేపీ ఆత్మరక్షణలో పడిందనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ప్రతిపక్షాల దాడి సమయంలో కొందరు విధేయులైన ఎంపీలు మినహా, పార్టీ సీనియర్ నేతలు మౌనంగా ఉండటం కూడా మోదీ శిబిరంలో కలవరం రేపినట్లు తెలుస్తోంది. ఈ ఎదురుదెబ్బ నుంచి కోలుకుని, తిరిగి బలం పుంజుకునేందుకు ప్రధాని మోదీ రాబోయే మూడు నెలల్లో కీలక చర్యలు చేపట్టనున్నారని సమాచారం. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఎన్నికలు జరగనున్న ఉత్తరప్రదేశ్‌పై మోదీ, అమిత్ షా పూర్తి దృష్టి సారించారు. ఈ దిశగానే పార్టీ, కేబినెట్‌లో మార్పులు ఉండబోతున్నాయని పార్టీ వర్గాలు అంటున్నాయి. త్వరలోనే యూపీలో భారీ ఎత్తున ఎన్డీఏ సమావేశం నిర్వహించనున్నారు. ఈ నెలాఖరులోపు పార్టీపరమైన మార్పులు, చేర్పులు ప్రకటించడంతో పాటు, కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను కూడా వేగవంతం చేయనున్నారని తెలుస్తోంది. అదే సమయంలో, పార్టీలో కొంతకాలంగా దూరంగా ఉంటున్న సీనియర్ నేతలను సైతం తిరిగి విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే మాజీ స్పీకర్ సుమిత్రా మహాజన్, అహ్లూవాలియా వంటి నేతలతో ప్రధాని చర్చలు జరిపినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# ఎన్టీఆర్, దామచర్ల విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**కందుకూరు, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 14**

జరుగుమల్లి మండలం దావగూడూరు గ్రామంలో ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు యువత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి , ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య , దర్శి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ లతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు నటనలో నే కాకుండా, పేదవారికి కూడు గూడు ఏర్పరిచి వారి హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయాడని అన్నారు. మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు కొండేపి



నియోజకవర్గానికి అనేక సేవలందించి కొండేపి నియోజకవర్గ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని, నిరాడంబరతకు,నేటి రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శప్రాయుడని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను ఘనంగా సన్మానించారు. అంతకుముందు గ్రామంలో విగ్రహావిష్కరణకు వచ్చిన నాయకులను



భారీగా ఊరేగింపు నిర్వహించుకుంటూ తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోకూరి రవిబాబు, బెల్లం జయంత్ బాబు, స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

**స్వాతంత్ర్య దినోత్సవం ముందురోజు..**

# ఢిల్లీలో పలు ప్రాంతాలకు బాంబు బెదిరింపులు

వెల్లడించాయి. ఢిల్లీ హైకోర్టులో శనివారం మధ్యాహ్నం 2.11 గంటలకు బాంబు పేలుతుందని, ఆ తర్వాత దిగువ కోర్టుల్లో పేలుళ్లు జరుగుతాయని ఆ మెయిల్‌లో దుండగులు హెచ్చరించారు. ఖలిస్థానీ వేర్పాటువాద సభ్యులు ఇప్పటికే రాజధాని నగరానికి చేరుకున్నారని పేర్కొన్నారు. జామ్‌నగర్ హౌస్, ఝండేవాలన్ బిల్డింగ్, సాకేత్ ఆఫీస్, డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ఆఫీస్, విమానాశ్రయం టర్మినల్-3, ఢిల్లీ మెట్రో, అంబాలాకు వెళ్లే రైళ్లు.. ఇలా పలు ప్రదేశాలను దుండగులు మెయిల్‌లో ప్రస్తావించారు. స్వాతంత్ర్య దినోత్సవం (×అనవజూవఅనవఅఎవ కావడంతో ఢిల్లీలో ఇప్పటికే కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమల్లో ఉన్నాయి. ఈ బెదిరింపు మెయిల్ నేపథ్యంలో భద్రతా సిబ్బంది మరింత అప్రమత్తయ్యారు. అందులో చెప్పిన ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ప్రస్తుతానికి అనుమానాస్పదంగా ఏమీ గుర్తించలేదని అధికారిక వర్గాల సమాచారం.

# భారత్‌కు రానున్న ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్

మోదీతో ఇరాన్ ధ్యక్షుడు భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ అంశాలపై చర్చించారు. గతేడాది బ్రెజిల్ వేదికగా ఈ సదస్సు జరగగా.. అనంతరం ఈ ఏడాది అధ్యక్ష బాధ్యతలను భారత్ స్వీకరించింది. బ్రిక్స్ కూటమిలో 2024లో ఇరాన్‌తోపాటు ఈజిప్టు, ఇథియోపియా, యూఏఈ దేశాలు చేరాయి. గతేడాది ఇండోనేసియా కూడా ఇందులో చేరింది. దీంతో ప్రస్తుతం పూర్తిస్థాయి సభ్యదేశాల సంఖ్య 11కు చేరింది. ఇదిలా ఉంటే, రెండు నెలల క్రితం ఢిల్లీలో జరిగిన బ్రిక్స్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ భారత్‌కు వచ్చిన సంగతి తెలిసిందే.

# వ్యక్తిగత దూషణలొద్దు.. వారి ట్రాప్‌లో పడొద్దు

మాధ్యమాలు, సోషల్‌మీడియాలో మాట్లాడే సమయంలో పార్టీ నేతలు, జన సైనికులు, వీర మహిళలు కచ్చితంగా పార్టీ నిర్దేశించిన మార్గదర్శకాలు పాటించాలని సూచించారు. "వ్యక్తిగత విషయాలు, వ్యక్తిగత దూషణల జోలికి వెళ్లొద్దు. పార్టీల సిద్ధాంతాలు, మార్గదర్శకాలకనుగుణంగానే స్పందించాలి. ఏదైనా విషయంపై మాట్లాడే సమయంలో ఆవేశాలకు గురికావొద్దు. అసభ్య పదజాలాన్ని వాడొద్దు. మహిళలను గౌరవించి మాట్లాడండి. పార్టీ అంతర్గత విషయాల పట్ల సోషల్ మీడియా వేదికగా ఇష్టానుసారం మాట్లాడొద్దు. పార్టీ భావజాలాన్ని కించపరిచేలా మాట్లాడే వారిని ఉపేక్షించం. పార్టీ క్రమశిక్షణకు విఘాతం కలిగించేలా, జనసైనికుల్ని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండండి. వారి ప్రభావానికి లోనవ్వొద్దు. కూటమి ప్రభుత్వ స్ఫూర్తిని నిలబెట్టేలా మాట్లాడాలి. రాజకీయ శత్రువుల సోషల్ మీడియా ప్రచార వలలో చిక్కుకోవద్దు. పార్టీలో అంతర్గత విభేదాలు సృష్టించే కుట్రలను తిప్పికొట్టాలి. పార్టీ అభ్యున్నతి, కష్టపడి పనిచేసే వారి సంక్షేమం పార్టీ దృష్టిలో ఉంటుంది. సోషల్ మీడియాలో రకరకాల విష ప్రచారాలను తిప్పి కొట్టండి" అని పవన్ పిలుపునిచ్చారు.

# రేషన్ కార్డులపై 'స్మార్ట్' రాజకీయం..

మొదలైంది.

కార్డుపై ఇద్దరి ఫొటోలే..

ప్రభుత్వం విడుదల చేసిన స్మార్ట్ రేషన్ కార్డు నమూనాలో సీఎం రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలు ఉన్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రేషన్ బియ్యంలో కేంద్రం కీలకంగా నిధులు సమకూరుస్తున్నప్పుడు ప్రధాని ఫొటో ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు.

బీజేపీ నేతల ఆగ్రహం

ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు చేశారు. కేంద్రం అందిస్తున్న రేషన్ బియ్యంపై రాష్ట్ర ప్రభుత్వం తమ ప్రచారం కోసం సీఎం, మంత్రి ఫొటోలు పెట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. పేదలకు ఉచిత బియ్యం అందించడంలో కేంద్రం పాత్రను గుర్తించాలని డిమాండ్ చేశారు.

'కార్డుల పంపిణీ ఆపాలి'

మరో ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భవిష్యత్తులో ప్రభుత్వం మారితే మళ్లీ కొత్త కార్డులు ఇవ్వాల్సిన పరిస్థితి వస్తుందని వ్యాఖ్యానించారు. ఎంపీ రఘునందన్‌రావు సైతం ప్రధాని ఫొటో లేకుండా కార్డుల పంపిణీ నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

సంగారెడ్డి సభపై ఉత్కంఠ

ఒక్కో లబ్ధిదారుడికి అందే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్రం ఇస్తోందని రఘునందన్‌రావు పేర్కొన్నారు. మోదీ ఫొటో లేకపోవడం కేంద్రాన్ని అవమానించడమేనని ఆరోపించారు. సంగారెడ్డి సభలో నిరసనల నేపథ్యంలో ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే బీజేపీని బాధ్యులను చేయొద్దని హెచ్చరించారు. దీంతో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది.

# ఉత్తరాంధ్రకు హిలోరా రిసార్ట్ మరో కలికితురాయి

## - ఎస్ కోట హిలోరా ఈకో రిసార్ట్ ఒప్పంద కార్యక్రమం - ముఖ్యమంత్రి ముందుచూపుతో అభివృద్ధి పరుగులు

## - మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు





**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 14**

ఉత్తరాంధ్రకు హిలోరా రిసార్ట్ మరో కలికితురాయి లాంటి వంటిదని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం నోవాటెల్ హోటల్ లో జరిగిన హిలోరా ఈకో రిసార్ట్స్ ఒప్పంద కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో ఉత్తరాంధ్ర అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. నాడు హైదరాబాదును అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన ఘనత కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి దక్కుతుందన్నారు. హిలోరా ఈకో రిసార్ట్, ద ఓజోన్ కలెక్షన్, కలర్స్ ఆఫ్ ఓ బ్లూ సంయుక్తంగా ఏ వి ఎన్ జి డెవలపర్స్ ఆధ్వర్యంలో 60 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు పెట్టుబడితో కార్పొరేట్ స్థాయిలో రిసార్ట్ కట్టడానికి ఒప్పందం చేసుకోవటం చాలా గర్వంగా ఉందని, భోగాపురం అనంతరం తొలి ప్రాజెక్టుకి తొలి అడుగు పడిందన్నారు. ఎస్ కోటలో నిర్మించే ఈ రిసార్ట్ మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఊటీ, కొడైకెనాల్ లను తలపిస్తుందన్నారు. వారాంతపు సెలవులకు ప్రత్యేక విడిదిగా ఈ రిసార్ట్ ఉండబోతుందని, సినీ తారలు ఫంక్షన్లో జరుపుకోవడానికి జైపూర్ వెళతారని, దానికి దీటుగా రానున్న రోజుల్లో ఈ రిసార్ట్ కు పర్యాటకులు క్యూ కడతారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుమాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పర్యాటక రంగాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేస్తూనే, మరోవైపు సంపద సృష్టిపై కూడా కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. యువ నాయకులు నారా లోకేష్ సారధ్యంలో కార్పొరేట్, ఫార్మా కంపెనీలతో పాటు అనేక పరిశ్రమలు కూడా వస్తున్నాయన్నారు. రెండు సంవత్సరాల లోనే ఈ టూరిస్ట్ రిసార్ట్ ను ప్రారంభిస్తామని సంస్థ సభ్యులు చెప్పటం సంతోషకరమన్నారు. విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూఅభివృద్ధికి నాంది పలికే ప్రతి ఒక్కరికి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సహకారం అందజేస్తారని, ఈ రిసార్ట్ ద్వారా ఉత్తరాంధ్రకు మరింత ఖ్యాతి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఆసియా ఎట్మాస్పియర్ కోర్ ఎండి సౌభాగ్య మహాపాత్రో, ఏవిఎన్జీ డెవలపర్స్ ఎండి ఏవిఎన్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖోఖోలో మెరిసిన శిర్లపాలెం విద్యార్థులు...!



**ఆనందపురం. సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్--2026లో భాగంగా నిర్వహించిన జిల్లాస్థాయి ఖోఖో క్రీడా పోటీల్లో ఆనందపురం మండలం సిర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. కొమ్మాది నవోదయ పాఠశాలలో జరిగిన పోటీల్లో భీమిలి నియోజకవర్గం తరపున పాల్గొన్న సిర్లపాలెం విద్యార్థుల జట్టు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ విషయాన్ని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు (పీడీ) బుత్తల సత్యం తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో విజయం సాధించిన జట్టు ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు తిరుపతిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొననుందని వెల్లడించారు. విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. శారద, గ్రామ సర్పంచ్ శిర్ల అప్పలనాయుడు, ఎంపీటీసీ బోని అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ బూర్ల వెంకటరమణ, పాఠశాల కమిటీ చైర్మన్ కోరాడ గౌరి, ఉప సర్పంచ్ అప్పలరాజు, గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ప్రమాణశ్రీకార ఉత్సవం



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 14:**

ఉక్కునగరం డి ఎ వి సెంటినరీ పబ్లిక్ స్కూల్ లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ప్రమాణశ్రీకార ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యూత్ చైర్ పర్సన్, జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ డాక్టర్ మారుతి హరీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరడం వలన విద్యార్థులలో క్రమ శిక్షణ పెరుగుతుందనీ, శారీరకంగా దృఢంగా ఉంటారని, సమాజ సేవ పట్ల అవగాహన కలుగుతుందని, ప్రతి ఒక్కరూ కూడా రాష్ట్రపతి అవార్డు అందుకోవాలని ఆయన తెలిపారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుగంద కుమారి మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో విద్యార్థులు చేరడం వాళ్ళ దేశ భక్తి భావం పెరుగుతుంది. స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ పొందిన వారికి పై చదువులలో మరియు ఉద్యోగాలలో అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోవర్స్ కమిషనర్ సి హచ్ చిత్తరంజన్ దేశాయ్, స్కూల్ గైడ్ కెప్టెన్ పి. సుజాత తది తరులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా జాతీయ జెండా ర్యాలీ



**విశాఖపట్నం, ఎంవీపీ కాలనీ, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14::**


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా జాతీయ జెండా ర్యాలీ నిర్వహించారు. సుమారు 700 మంది విద్యార్థులు జాతీయ జెండాలను చేతబట్టి దేశభక్తి నినాదాలతో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. “వందే మాతరం, భారత్ మాతాకీ జై, జై జవాన్ -- జై కిసాన్” అంటూ విద్యార్థులు చేసిన నినాదాలతో ఎంవీపీ కాలనీ పరిసర ప్రాంతాలు మార్మోగాయి. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ సేవ పట్ల స్ఫూర్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వి. షణ్ముఖ రావు, కరస్పాండెంట్ కె. సాయి చంద్రిక, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ, వారిలో దేశభక్తి భావాలను పెంపొందించే కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని యాజమాన్యం తెలిపారు.

# తర్లువాడ అటవీ భూమిలో నర్సరీ ఏర్పాటు చేయాలి

### బి.ఆర్బి నాయుడులి -భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతి...

### వైజాగ్ వెళ్లకుండా స్థానికంగానే ఉపాధి హామీ మొక్కలు పంపిణీ చేయాలని కోరుతూ లేఖ...

### నియోజకవర్గ నిదులు వృధా కావని వివరణ...-సానుకూలంగా స్పందించిన గంటా...



**ఆనందపురం,సిటిజన్ టైమ్స్, ఆగస్టు 14:**

భీమిలి నియోజకవర్గ పరిధిలోని ఆనందపురం మండలం ,తర్లువాడ గ్రామంలో గల అటవీ శాఖ భూమిలో శాశ్వత ప్రాతిపదికన మొక్కల నర్సరీని ఏర్పాటు చేయాలని శుక్రవారం తర్లువాడ పంచాయతీ మాజీ సర్పంచ్ బి.ఆర్బి నాయుడు,తేదాపా మండల పార్టీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు,బంకు రాజు,మజ్జి రమేష్ నాయుడు ఎమ్మెల్యేకు ఒక వినతిపత్రాన్ని అందజేశారు.తర్లువాడ సర్వే నెంబర్ 1 లో సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో అటవీ శాఖకు చెందిన విలువైన భూమి ఉందని ప్రస్తుతం ఈ భూమిలో అటవీ శాఖ అధికారులు నీలగిరి తోటలను (మొక్కలను) పెంచుతున్నారని తెలిపారు. అయితే, కేవలం నీలగిరి మొక్కలకే పరిమితం కాకుండా, ఇదే అటవీ భూమిలో శాఖ ఆధ్వర్యంలోనే ఒక పూర్తిస్థాయి నర్సరీని ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామాలకు ఎంతో మేలు జరుగుతుందని బి.ఆర్బి నాయుడు ఎంఎల్ఏ గంటా కి వివరించారు.ఉపాధి హామీకి ఊతం ప్రస్తుతం జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో నాటడానికి అవసరమయ్యే వేప, వెలగ, చింత, నేరేడు, జామ, సపోటా వంటి రకరకాల పండ్ల, నీడనిచ్చే మొక్కల కోసం స్థానికులు దాదాపు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న వైజాగ్ పరిసర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని లేఖలో పేర్కొన్నారు. దీనివల్ల రవాణా ఖర్చులు పెరిగిపోవడమే కాకుండా, నియోజకవర్గానికి కేటాయించిన నిధులు కూడా వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తర్లువాడ లోనే అటవీ శాఖ ద్వారా నర్సరీ ఏర్పాటు చేసినట్లయితే, స్థానిక గ్రామస్థులకు, రైతులకు నాణ్యమైన మొక్కలు అతి తక్కువ దూరంలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గ నిధులు ఇక్కడే సద్వినియోగం అవుతాయని వివరించారు. కాబట్టి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకుని, అటవీ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి తర్లువాడ లో నర్సరీ ఏర్పాటు చేయాలి బి.ఆర్బి నాయుడు కోరారు.

# గంజాయి బాక్వార్డ్ లింక్ ముద్దాయి ఒడిస్సాలో అరెస్ట్

### భీమిలి సి.ఐ దివాకర్ యాదవ్ మరియు టీం సంచలన విజయం



**భీమిలి సిటిజెన్ టైమ్స్ ఆగస్టు 14:**

విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ శంకబ్రత బగ్చి ఐపీస్ ఆదేశాలతో భీమిలి పోలీసులు గంజాయి సరఫరా గొలుసును ఛేదించడంలో మరో కీలక ముద్దాయిని అరెస్ట్ చేశారు. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో భీమిలి పోలీసులకు చిక్కిన గంజాయి కేసులో బాక్వార్డ్ లింక్ ముద్దాయి దీపున్ ప్రధాన్ పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. గంజాయి పండిస్తున్న బాక్వార్డ్ లింక్ ముద్దాయిలను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టవద్దని సీపీ జారీచేసిన ఆదేశాలతో భీమిలి సి.ఐ దివాకర్ యాదవ్ ప్రత్యేక బృందంతో శుక్రవారం ఒడిస్సా రాష్ట్రం, గంజాం జిల్లాలో ప్రధాన ముద్దాయి దీపున్ ప్రధాన్ను అరెస్ట్ చేశారు. గంజాయి రవాణా, సాగుపై ఉక్కుపాదం మోపుతామని సి.ఐ తెలిపారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న సిబ్బందిని సి.ఐ దివాకర్ యాదవ్ అభినందించారు.

# కూటమి హయాంలో క్రీడలకు జవసత్వాలు: గంటా





**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14:**

బి క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రత్యేక క్రీడా పాలసీ తెచ్చిన సీఎం చంద్రబాబు క్రీడలకు జవసత్వాలు కల్పించారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అమరావతి చాంపియన్ షిప్ -2026 జిల్లా స్థాయి పోటీలను కొమ్మాది స్టేడియంలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలకు విశేష ప్రాధాన్యం ఇస్తూ ఉద్యోగాల్లో కోటా అమల్లోకి తెచ్చామని, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, నగదు, అకాడమీ ఏర్పాటుకు స్థలమిచ్చి ప్రోత్సహిస్తున్నామని వివరించారు. అందులో భాగంగానే బాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధుకు ఆరిలోవలో స్పోర్ట్స్ అకాడమీకి భూమిచ్చామని తెలిపారు. అమరావతి చాంపియన్ షిప్ కోసం 12 క్రీడల్లో జిల్లా నుంచి 1,200 మందిని ఎంపిక చేశామని, రాష్ట్ర స్థాయి విజేతలకు ప్రభుత్వం రూ.కోటి ప్రైజ్ మనీ ప్రకటించిందన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటముల సహజమని, పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేతలేనని పేర్కొన్నారు. చిన్న విషయాలకే నేటితరం కృంగిపోతోందని, నిత్య జీవితంలో సమస్యలను క్రీడాకారులు సమర్థంగా ఎదుర్కొంటారన్నారు. అంతకుముందు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ జూన్ గాలియట్, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటేశ్వరరావు, అర్జున్ అవార్డు గ్రహీత జయరాం, జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ, నవోదయ స్కూల్ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలోకి నూతన చేరికలు

### 8వార్డ్ అధ్యక్షులు శాకరి శ్రీనుబాబు ఆధ్వర్యంలో చేరికలు



**ఆనందపురం, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

భీమిలి నియోజకవర్గం 8వ వార్డు పరిధిలోని గుడ్లవానిపాలెం గ్రామానికి చెందిన గుడ్ల నరసింగ , కొడమటి నర్సింగ్ రావు , గుడ్ల అప్పలస్వామి (బుజ్జి) , ఎరుసు అప్పలరెడ్డి భీమిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి సందీప్ పంచకర్ల చేతుల మీదుగా జనసేన పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సందీప్ పంచకర్ల మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, డా. సందీప్ పంచకర్ల గారి నాయకత్వం, స్థానిక వార్డు అధ్యక్షులు శాఖరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్డులో, తమ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల కోసం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ తమను జనసేన పార్టీలో చేరేలా చేశాయని తెలియజేయడం అయింది ఈ కార్యక్రమంలో భీమిలి ఏఎంసీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు , వార్డు అధ్యక్షులు శాఖరి శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు కొర్రాయి అనిల్ , చంద్ర సత్యనారాయణ , సుంకర హరి , సత్తి భాస్కర్ రావు , బోయి రాంబాబు , గుంటుబోయిన నర్సింగ రావు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 వ తేదీన మాంసం దుకాణాలకు సెలవు

### జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.ఎస్ నరేష్ కుమార్.

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఆగస్టు 14:**



మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని మాంసం దుఖాణాలకు నేడు అనగా 2026 ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాంసం, చికెన్, చేపలు మొదలైన దుఖాణాలకు, జంతు వధశాలలకు సెలవు ప్రకటించడమైనదని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి. నరేష్ కుమార్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలో వేటమాసం, కోడి మాంసం, చేపలు, రొయ్యలు మొదలైన దుఖాణాలకు, జంతు వధశాలలకు సెలవు ప్రకటించడమైనందున సంబంధిత దుఖాణాలు, జంతు వధశాలలు మూసివేయాలని, అతిక్రమించి మాంసపు దుకాణదారులు ఎవరైనా తమ దుకాణాలను తెరిచి మాంసము, చేపలు, రొయ్యలు విక్రయించిన, జంతు వధ శాలలు తెరిచిన యెడల కఠిన చర్యలు తీసుకోవడం జరుగునని ప్రధాన వైద్యాధికారి తెలియజేశారు.

# గాంధీ పార్క్‌పై నిర్లక్ష్యపు నీడలు

## 74 ఏళ్ల చరిత్రకు సాక్షిగా ఉన్న గాంధీ విగ్రహం అంధకారంలో







**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ ఆగస్ట్ 14**

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని చారిత్రక గాంధీ పార్క్ అభివృద్ధికి నోచుకోకుండా శిథిలావస్థకు చేరింది. 1952 నుంచి ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జాతీయ పతాకావిష్కరణ జరిగే ఈ పార్కులో ప్రస్తుతం కనీస వసతులు కూడా లేవు.

పార్కులోని గాంధీ విగ్రహం 74 ఏళ్లుగా జిల్లా చరిత్రకు సాక్షిగా నిలిచినా, రాత్రి సమయంలో చీకట్లోనే ఉండిపోతోంది. వీధి దీపాలు లేకపోవడంతో విగ్రహం చిన్నపాటి వెలుతురులోనే దర్శనమిస్తోంది.

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు:

1. వెలుతురు లేదు– పార్కులో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో వ్యాయామ పరికరాలు కూడా కనిపించని పరిస్థితి.
2. నిర్లక్ష్యం– పలుమార్లు పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారులు స్పందించడం లేదు.
3. అభివృద్ధి కరువు – చారిత్రక ప్రాధాన్యత ఉన్న పార్కును అభివృద్ధి చేయకుండా వదిలేశారు.

**స్థానికుల డిమాండ్**

చారిత్రక ప్రాధాన్యత కలిగిన గాంధీ పార్కును సుందరీకరించాలని, వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేసి పార్కును అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. గాంధీ విగ్రహానికి, పార్కుకు పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

గాంధీ పార్కు అభివృద్ధిపై అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## దేశ అభివృద్ధికి పాటుపడదాం





**తాడేపల్లిగూడెం:(సిటిజన్ టైమ్స్):ఆగస్టు 14:**

దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు త్యాగాలు చేశారని, వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధికి పాటుపడాలని శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద చత్రపతి శివాజీ సర్కిల్లో శుక్రవారం తిరంగా ర్యాలీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్రం కోసం పోరాడితే నేడు మనం కులం, మతం, ప్రాంతం అంటూ సంకుచిత ఆలోచనలు చేయటం దురదృష్టకరమని అన్నారు. స్వాతంత్ర యోధుల స్ఫూర్తితో మనమందరం దేశం కోసం పనిచేయాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అత్యున్నత స్థాయికి అభివృద్ధి చేసే దిశగా అహర్నిశలు కృషి చేస్తున్నారని,ఆయనకు మద్దతుగా నిలవాలని కోరారు. స్వాతంత్ర యోధులత్యాగాలను నేటి తరానికి అవగాహన కల్పించే విధంగా తిరంగా వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్బంగా ఆయన అభిమానులు నిర్వహిస్తున్న సేవా వారోత్సవాల్లో భాగంగా తాడేపల్లిగూడెం మండలం, నవాబ్ పాలెం గ్రామంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు నవాబ్ పాలెం సోసైటీ అధ్యక్షుడు అడపా ప్రసాద్ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేద ప్రజలకు వైద్య సహాయం అందించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో పనిచేస్తే మంచి సమాజం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గుర్రంకొండ లో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి..**

**2047 నాటికి ప్రపంచాన్ని శాసించే స్థాయికి భారత్**



**ఉమ్మడి చిత్తూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 14(సిటిజన్ టైమ్స్)**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గుర్రంకొండ మండలంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీలో మండల నాయకులు ,మండల అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని, ప్రతి ఒక్కరి నాలుకపై "వందేమాతరం", "భారత్ మాతాకీ జై" అనే నినాదాలు మార్మోగాలని అందరు పిలుపునివ్వడం జరిగింది.కులం, మతం, ప్రాంతం, భాష అనే భేదాలకు అతీతంగా మనందరినీ ఒక్కటిగా నిలబెట్టేది 'భారతీయుడు' అనే గర్వించదగిన గుర్తింపు అని వ్యక్తిగత, కుటుంబ ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలే అత్యున్నతమనే భావనతో ముందుకు సాగడమే ఎన్డీయే ప్రభుత్వం, తెలుగు దేశం పార్టీ యొక్క లక్ష్యం. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరిలో దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము.

జాతీయ జెండా కేవలం ఒక వస్త్రం కాదు.. అది మన దేశ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు, 140 కోట్ల మంది భారతీయుల ఐక్యతకు ప్రతీక అని పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు పాల్గొనడం జరిగింది.

# ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ

### మాజీ సీఎం జగన్ పై ఎంపీ చిన్ని ఘాటు వ్యాఖ్యలు

### జగన్ మానసిక పరిస్థితి సరిగా లేదంటూ ఫైర్



**విజయవాడ: (సిటిజన్ టైమ్స్): ఆగస్టు: 14:**

ఆటోనగర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం భూమి పూజ కార్యక్రమం సాంప్రదాయ పూజా కార్యక్రమాలతో జరిగింది .ఈ కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని మరియు ఎమ్మెల్యేలు జిల్లా పార్టీ అధ్యక్షురాలు కార్పొరేషన్ చైర్మన్లు మాజీ డివిజన్ కార్పొరేటర్లు నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని చిన్ని మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా పేరుతో ఉండి జిల్లా పార్టీ కార్యాలయం శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరం అని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్య అనురాధ జిల్లాలోని ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు అందరితో కలిసి పాల్గొనడం జరిగింది, అని తెలిపారు. ఏడ ఎనిమిది నెలల్లో ఈ పార్టీ కార్యాలయం అందుబాటులోకి రా నుంది అని అన్నారు.ప్రతి జిల్లాలోనూ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఉండాలని అధినేత చంద్రబాబు నాయుడు వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ నిర్ణయించారని,ప్రతి జిల్లాలో ఉన్న ఇన్చార్జి మంత్రి ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులంతా కార్యకర్తలకు కార్యాలయంలో అందుబాటులో ఉండాలని అధిష్టానం నిర్ణయించింది అని తెలియచేసారు.ఎన్టీఆర్ పేరుతో జిల్లా రావడం ఈ జిల్లాలో కార్యాలయం ప్రారంభించుకోవడం సంతోషం గా ఉందని తెలిపారు . మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పై ఎంపీ చిన్ని కీలక వ్యాఖ్యలు చేశారు .జగన్ మానసిక పరిస్థితి బాగాలేదు అని జగన్ ఒక తప్పిన విద్యార్థి కాబట్టి అసెంబ్లీకి రావడం లేదు అని అన్నారు.అసెంబ్లీకి వస్తే ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలు అన్నిటిని అసెంబ్లీ వేదికగా ప్రశ్నిస్తారని భయంతో జగన్ ముఖం చాటేశారు అని తెలిపారు.జగన్ అసెంబ్లీకి రాని ఒక మొద్దు విద్యార్థి అని ఈరోజు డీఎస్సీ పై విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. జెన్ జీ ఉద్యమాల పేరిట 50 60 సంవత్సరాల వయసుగల వారితో మేము ఉద్యమాలు చేయడం లేదు అని అన్నారు .ఈ ఆదివారం ఉపాధ్యాయులు విజయవాడ నడిబొట్టులో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నారు అని తెలిపారు. ఈ ర్యాలీలు చూసైనా జగన్ బుద్ధి తెచ్చుకోవాలి అని ఫైర్ అయ్యారు. ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలు డైవర్ట్ చేయడానికి డీఎస్సీలో అవకతవకులు జరిగాయని వైసిపి విషయాన్నీ పక్కదారి పట్టిస్తుంది అని అన్నారు. జెన్ జి అంతా నారా లోకేష్ మరియు పవన్ కళ్యాణ్ వెనకే ఉన్నారు అని తెలియచేసారు. జగన్ చేసే ర్యాలీలు చూపిస్తే పార్లమెంట్ వేదికగా ఉన్న వారంతా ఈ వయసు వాళ్లంతాజెన్ జీ లా అని నవ్వుతున్నారు అని విమర్శించారు.జగన్ ఎన్ని చెప్పినా అసెంబ్లీ వేదికగా ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలు చర్చకు వచ్చే తీరుతాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జిల్లా పార్టీ అధ్యక్షురాలు కార్పొరేషన్ చైర్మన్లు మాజీ డివిజన్ కార్పొరేటర్లు డివిజన్ పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తితో స్వర్ణాంధ్ర సాధనకు అడుగులు వేద్దాం

### - 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు

**అమరావతి :(సిటిజన్ టైమ్స్): ఆగస్టు 14:లి**

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశానికి స్వేచ్ఛా వాయువులు అందించేందుకు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాల్సిన పవిత్ర సందర్భం స్వాతంత్ర్య దినోత్సవమని పేర్కొన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాలు, బలిదానాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ. వారి త్యాగాలను స్మరించుకోవడమే కాకుండా, వారు కలలుగన్న సుసంపన్నమైన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలి అని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచంలో బలమైన ఆర్థిక, సాంకేతిక శక్తిగా ఎదుగుతోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమం, సంపద సృష్టి లక్ష్యాలతో ముందుకు సాగుతోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తూ 'స్వర్ణాంధ్రప్రదేశ్--2047' లక్ష్యసాధన దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్వాతంత్ర్యం మనకు మహనీయులు అందించిన అమూల్యమైన వారసత్వం. దానిని కాపాడుకోవడం, దేశ సమగ్రతను పరిరక్షించడం మనందరి బాధ్యత. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఐకమత్యంతో ముందుకు



సాగుదాం. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి చెందిన భారత్, సుసంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములమవుదాం అని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. ఈ 80వ స్వాతంత్ర్య దినోత్సవం రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభాగ్యం నింపాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోడ్డును అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి



**తిరువూరు: (సిటిజన్ టైమ్స్): ఆగస్టు: 14:**

ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు లోని మధిర రోడ్డు సెంటర్ నుంచి దేశ సముద్రం పిడబ్ల్యుడి ట్యాంక్ వరకు రోడ్డు అభివృద్ధి పనులకు సహకరించాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఏపీ సి ఆర్ డి ఏ కార్యాలయంలో సంబంధిత అధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్డు పాడైపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకువెళ్లారు. యుసి ఎఫ్ కింద ఈ రోడ్డుపై సిసి రోడ్డు, డ్రైనేజీ, సెంటర్ డివైడర్, స్ట్రీట్ లైటింగ్ పనులకు అనుమతి మంజూరు చేయాలని కోరారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పాల్గొన్న... ఎంపీపీ ,ఎంపీడీవో



**పోలవరం:(సిటిజన్ టైమ్స్): ఆగస్టు: 14**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలవరం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి, ఎంపీడీవో మణికుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ప్రాధాన్యతను ప్రజలకు చాటి చెప్పే ఉద్దేశంతో కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ... ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఎంపీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి. మణికుమారి, ఏపీవో వెంకటేశ్వరరావు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డిండి భూ సేకరణను అడ్డుకుంటాం

**బీఆర్ఎస్ నేత నాగం శశిధర్ రెడ్డి హెచ్చరిక**



**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ ఆగస్ట్ 14**


నాగర్‌కర్నూల్ జిల్లా మంతటి గ్రామంలో డిండి ప్రాజెక్టు కోసం జరుగుతున్న భూ సేకరణను తీవ్రంగా ప్రతిఘటిస్తామని బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన గ్రామంలో రైతుల పంట పొలాలను పరిశీలించారు. ఆడిట్ కెనాల్ డంపింగ్ యార్డ్ కోసం సుమారు 125 ఎకరాల వ్యవసాయ భూమిలిని సేకరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శిధర్ రెడ్డి మాట్లాడుతూ... రెండు పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న రైతుల భూములను డంపింగ్ యార్డ్ కోసం తీసుకోవడం దారుణమన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు భూములు ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించేందుకు లిఎస్ఎల్‌బీసీలితో పాటు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని తెలిపారు. రైతుల భూములను లాక్కుని వారి నోట్లో మట్టి కొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రైతుల భూముల జోలికి వస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ సమస్యపై జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

## కొల్లాపూర్ పాలిటెక్నిక్ కళాశాలకు 70 నూతన పోస్టులు మంజూరు

**మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి**

**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ ఆగస్ట్ 14**

కొల్లాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు ప్రభుత్వం 70 నూతన పోస్టులు మంజూరు చేసింది. ఈ విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. బోధన, బోధనేతర సిబ్బందికి ఈ పోస్టులను కేటాయించారు. కొల్లాపూర్ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యను చేరువ చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. కళాశాల నిర్వహణ మరింత సజావుగా సాగేందుకు, విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. త్వరలో అన్ని ప్రక్రియలు పూర్తి చేసి కళాశాలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. పోస్టుల మంజూరుపై విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యాభివృద్ధికి చొరవ చూపుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.



| Sl. No | Name of the Post | No. of Posts (Year wise) 1st Yr. | 2nd Yr. | 3rd Yr. | Total | Scale of Pay |
|---|---|---|---|---|---|---|
| 1 | Principal | 1 | - | - | 1 | 131400-217100 * |
| 2 | Head of Department (Engg./ Non-Engineering) | 3 | 1 | - | 4 | 131400-217100 * |
| 3 | Lecturers | 7 | 7 | 7 | 21 | 56100-177500 * |
| 4 | Librarian | 1 | - | - | 1 | 56100-177500 * |
| 5 | Physical Director | 1 | - | - | 1 | 56100-177500 * |
| 6 | Administrative Officer | - | 1 | - | 1 | 51320-127310 |
| 7 | Office Superintendent | 1 | - | - | 1 | 42300-115270 |
| 8 | Hostel Manager | 1 | - | - | 1 | 42300-115270 |
| 9 | Senior Instructor | 3 | - | - | 3 | 35720-104430 |
| 10 | Computer Operator | 1 | - | - | 1 | 32810-96890 |
| 11 | Senior Assistant | 1 | 1 | - | 2 | 32810-96890 |
| 12 | Electrician | 1 | - | - | 1 | 31040-92050 |
| 13 | Junior Assistant | 2 | 2 | - | 4 | 24280-72850 |
| 14 | Lab Attender | 5 | 3 | 3 | 11 | 22900-69150 |
| 15 | Office Subordinate | 6 | - | - | 6 | 19000-58850 |
| 16 | Sweeper | 2 | - | - | 2 | 19000-58850 |
| 17 | Sanitary Worker | 1 | - | - | 1 | 19000-58850 |
| 18 | Watchman | 3 | - | - | 3 | 19000-58850 |
| 19 | Head Cook | 1 | - | - | 1 | 20280-62110 |
| 20 | Cook | 2 | - | - | 2 | 19640-60480 |
| 21 | Cleaner cum suppliers | 3 | - | - | 3 | 19640-60480 |
| 22 | Cleaner cum Sweeper | 3 | - | - | 3 | 19000-58850 |
| 23 | Matron | 1 | - | - | 1 | 21580-65570 |
| 24 | Female Nursing Orderly | 1 | - | - | 1 | 19640-60480 |
| 25 | Watchman | 2 | - | - | 2 | 19000-58850 |
| | Total Posts | 53 | 15 | 10 | 78 | |

*AICTE Scales of Pay, 2016

In the above circumstances, the Government is requested to kindly to examine the above proposal and issue orders for starting of a new Government Polytechnic College at Kollapur, Nagarkurnool District with (3) Diploma Courses i.e. Computer Science & Engineering, Cyber Security and Artificial Intelligence & Machine Learning with an intake (60) in each branch (with Girls & Boys Hostel) from the Academic Year 2025-26, as the AICTE approval process is over for the A.Y.2024-25.

Encl: As above

Yours faithfully,
Sd/- A.Sridevasena
Commissioner

For Commissioner
ASSISTANT DIRECTOR
Department of Technical Education
Government of Telangana, Hyderabad.

# ప్రజల ముంగిటకు కూటమి అభివృద్ధి - సంక్షేమం


### ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం సిటిజన్ టైమ్స్, ఆగస్టు 14**

ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం పట్టణంలోని 15వ వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందని మంత్రి సుభాష్ తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గంలో గత రెండేళ్లలో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని మంత్రి వివరించారు. అదేవిధంగా పేదలు, మహిళలు, రైతులు, కార్మికులు, విద్యార్థులు, వృద్ధులు, నిరుద్యోగులకు అండగా నిలిచేలా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉండవల్లి శివ, సలాది నాయుడు మాస్టారు, గొల్లపల్లి గోపాలకృష్ణ, కడియాల రాఘవన్, కంచుమర్తి బాబురావు, పదం శ్రీరామచంద్రమూర్తి, నంబుల నాగేశ్వరరావు, మట్టా దుర్గారావు, బర్గాటి రాంబాబు, కవల నానాజీ, కట్టా నాగేశ్వరరావు, లోవరాజు, పసుపులేటి సత్తిబాబు, పోలిశెట్టి పెదబాబు, గడి గోవిందు, సుధీర్, మనోజ్, బన్ను తదితరులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నిషేధిత భూముల సమస్యలకు త్వరలోనే పరిష్కారం: సీఎం రేవంత్ రెడ్డి హామీ



శేరిలింగంపల్లి, సిటీజన్ టైమ్స్, ఆగష్టు 14: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గోకుల్ ప్లాట్స్, ప్రజయ్ మెగా పోలీస్, మహేంద్ర అశ్విత అపార్ట్‌మెంట్స్, సైప్రస్ ఫామ్ విల్లాస్‌తో పాటు 22-ఏ (నిషేధిత) జాబితాలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించి ఇళ్ల రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై సీఎం సానుకూలంగా స్పందిస్తూ.. బాధితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కోర్టు కేసులున్న భూముల కారణంగా సర్వే నంబర్‌లోని మొత్తం స్థలాన్ని నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ఈ సమస్య తలెత్తిందని త్వరలోనే వివాదాస్పద స్థలాలను మినహాయించి మిగిలిన భూములకు సబ్-డివిజన్ (బై-నంబర్లు) కేటాయిస్తామని తెలిపారు. నిజమైన హక్కుదారులు కొనుగోలు చేసిన స్థలాలకు ఎలాంటి భంగం కలగకుండా సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో"వికసిత్ భారత్



**కొత్తపేట సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

స్థానిక విశ్వకని వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ డా.డి.సి.హెచ్.పాపారావు ఆధ్వర్యంలో "మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ప్రిన్సిపాల్ డా...కె.పెద్ది రాజు మాట్లాడుతూ "మొక్కను నాటడం అంటే భవిష్యత్తుకు ప్రాణవాయువును నాటడం అని, మొక్కలు మనకు స్వచ్ఛమైన గాలి, నీడ, ఆహారం ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందిస్తాయని, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఒక్కరు – ఒక్క మొక్క; ప్రతి మొక్క – భవిష్యత్తుకు భరోసా అని, తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డా..టి.రమాదేవి, అధ్యాపకులు డాక్టర్. జి.శ్రీనివాసులు, డాక్టర్.కె.సత్యనారాయణ, పి.సాయికృష్ణ, కె.ఎస్.న్ ప్రసాద్, బి.విజయకుమార్, ఏ.దీపికా దేవి, సి హెచ్. నాగ శ్రీలక్ష్మి, ఎం.హేమలత, కే.తిమోతి, కె.సిద్ధార్థ, జి.కమల, ఎన్.జానికిరాం, బి. సత్య, సి.హెచ్. విజయకుమార్, సాయిలక్ష్మి, డి.కావ్య, కె.కనకరాజు, డి.ఆర్.ఆర్.సుధాకర్, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో దారుణం

## నాలుగో రోజుకూ పునరుద్ధరణ కాని విద్యుత్, టార్చ్‌లైట్ల వెలుతురులోనే డెలివరీలు, శస్త్రచికిత్సలు!








**శేరిలింగంపల్లి, సిటీజన్ టైమ్స్, ఆగష్టు 14**

హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లో పేదలకు ప్రధాన దిక్కుగా ఉన్న కొండాపూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తీవ్రమైన మౌలిక వసతుల లోపంతో కొట్టుమిట్టాడుతోంది. గత నాలుగు రోజులుగా విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో పాటు ప్రత్యామ్నాయంగా ఉండాల్సిన జనరేటర్ పనిచేయకపోవడం, సోలార్ విద్యుత్ ఒక్కరోజుకే పరిమితమవ్వడంతో దావఖాన పరిసరాలు చీకటిమయమయ్యాయి. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 136 మంది ఇన్-పేషంట్లతో పాటు పసికందులు, గర్భిణులు తీవ్ర ఉక్కపోతతో నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ దయనీయ పరిస్థితిలో వైద్యులు తప్పనిసరి పరిస్థితుల్లో సెల్‌ఫోన్లు, టార్చ్‌లైట్ల వెలుతురులోనే ప్రసవాలు, అత్యవసర చిన్న తరహా శస్త్రచికిత్సలు నిర్వహిస్తుండటం అక్కడి పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతోంది. విద్యుత్ సమస్య ప్రభావం మిగతా వైద్య సేవలపైనా తీవ్రంగా పడింది; రక్త పరీక్షలు సహా ఇతర డయాగ్నోస్టిక్ టెస్టులు నిలిచిపోవడంతో రోగులను పక్కనున్న ఆసుపత్రులకు లేదా అధిక ఖర్చులతో కూడిన ప్రైవేటు సెంటర్లకు పంపిస్తున్నారు. దీనికితోడు మోటార్లు నడవక నీటి కొరత తలెత్తడంతో, ఆసుపత్రి సిబ్బంది స్ట్రెచర్లపై ప్లాస్టిక్ టబ్బుల్లో నీళ్లను నింపి పేషెంట్ గదులకు తరలిస్తుండటం గమనార్హం. ఒకవైపు అవసరమైన మందులు లభించక రోగులు బయట కొనుగోలు చేస్తూ ఆర్థికంగా నష్టపోతుంటే, మరోవైపు పసిపిల్లలను ఉక్కపోత నుండి కాపాడుకునేందుకు తల్లులు కిటికీలు, డోర్ల వద్ద అల్లాడుతున్నారు. శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, పటాన్‌చెరు తదితర ప్రాంతాల నుండి వచ్చే పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న మాటలకు.. క్షేత్రస్థాయి పరిస్థితులకు పొంతన లేకపోవడంతో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. అధికారులు వెంటనే స్పందించి విద్యుత్, జనరేటర్ సరఫరాను పునరుద్ధరించడంతో పాటు తాగునీరు, మందుల కొరతను తీర్చాలని రోగుల బంధువులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## ఇంచార్జి మంత్రి పొంగూరు నారాయణ




**కాకినాడ సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పురపాలక, అర్బన్ డెవలప్మెంట్ మరియు కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగూరు నారాయణ అధ్యక్షతన జిల్లా సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కీలక సమావేశంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల ఉన్నతా ధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి నారాయణ స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులతో కలిసి జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పనపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా లిఇంచార్జి మంత్రి మాట్లాడుతూ..లి ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో మినిట్స్ పై తీసుకున్న చర్యలపై ఎమ్మెల్యేలతో చర్చించారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రసంగిస్తూ...లి ముద్రా రుణాలు తదితర రుణాల కల్పనపై బ్యాంకర్లతో రుణ మేళా ఏర్పాటు చేయాలని కమిటీ సూచించారు. జగ్గంపేట శాసన సభ్యులు మరియు తితిదే పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రసంగిస్తూ....లి పోలవరం ఎడమ కాలువ వెంబడి ఖాళీగా ఉన్న వరద కరకట్ట స్థలాలను ఇళ్ల స్థలాలకు కేటాయిం చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనివల్ల ప్రభుత్వానికి భూసేకరణకు సంబంధించిన నిధులు ఆదా అవుతాయని సూచించారు. జగ్గంపేట సిహెచ్ లో జాతీయ రహదారి ప్రమాదాల నేపథ్యం లో ఎముకల వైద్య నిపుణులను నియమించాలని కోరారు. వివిధ చోట్ల ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలనులబ్ధిదారులకు అందించాలనిసూచించారు. గతంలో ప్రభుత్వం మంజూరు చేసి నిలిచిపోయిన గృహాలను దశలవారీగా నిధులు కేటాయించి పూర్తి చేసి లబ్ధిదారుల విశ్వాసాన్ని చూడగొనాలని కోరారు.. అదేవిధంగా ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేం దుకు పూర్వపు సాంప్రదాయ చెరువులు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను గోదావరి నీటితో నింపాలని పీఎం సూర్య ఘర్ ద్వారా సబ్సిడీలు ఉధారంగా పెంచి ప్రోత్సహించాలని మంత్రి లను కోరారు. ప్రతి సిహెచ్ సి పరిధిలో వెండిలేటర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా వైద్య సేవలు అందించేందుకు అవసరమైన టెక్నీషియన్లు నియామకం చేపట్టాలని కోరారు. కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ...లి టిడ్కో ఇండ్ల కొరకు గతంలో డిపాజిట్ చేసిన లబ్ధిదారుల కు డబ్బులు తిరిగి చెల్లించి నందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలిపారు. రెండు అన్న క్యాంటీన్లు మంజూరు చేయాలని, మురుగు కాలువల పూడిక తీత పనులు చేపట్టడంతో పాటు టిడ్కో గృహాల నిర్మాణాలను పూర్తిచేయాలని మంత్రివర్యులను కోరారు. కాకినాడలో (చొల్లంగి) లబ్ధిదారులకు మంజూరు చేసిన స్థలాలలో ఇండ్ల నిర్మాణానికి అవసరమైన నీటి సరఫరా, రోడ్లు ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తే లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకొనినివాసముండేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

**లికాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ...**

కాకినాడ రూరల్ మండలం లో అసంపూర్తి గా ఉన్న త్రాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ఎద్దడి సమస్యలు తలెత్త కుండా చూడాలని కాలం చెల్లిన పైపులైన్లను తొలగించి పునరుద్ధరిం చాలని అలాగే దోమల బెడద కూడా ఎక్కువగా కలదన్నారు. రూరల్ మండలం చెత్తాచెదారాలను ప్రాసెసింగ్ చేసేందుకు తలపెట్టిన ప్రాజెక్టును త్వరగా నెలకొల్పాలని మంత్రి కోరారు.

పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మ కాయల చినరాజప్ప మాట్లాడుతూ ... ప్రజలకు అందించే వైద్య సేవలను మెరుగు పరచాలని ఇటీవల కామెర్లు వ్యాధి వ్యాప్తి చెంది ప్రజలు భయాందోళనలకు గురికాబడ్డారని వ్యాధులు నియంత్రణపై వెంటిలేటర్లు ఆధునిక లాభం వంటి ఏర్పాట్లు తో సహా ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికరించాలన్నారు. జిల్లాలో ఏపీఐఐసీ కింద పరిశ్రమల పరిశ్రమల స్థాపన కొరకు కేటాయించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని కోరారు. గతంలో ఇల్లు కట్టగా మిగిలిన ప్లాట్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్న కోరారు. మంజూరైన హార్బర్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. టిడ్కో గృహాలను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని కోరారు. పిఠాపురం నియోజకవర్గం లో విద్యుత్ లైన్లు మార్పు, సమస్యలను పరిష్కరించాలని మంత్రి వర్యులను శాసనసభ్యులు కోరారు... అదేవిధంగా పంటల భీమా గడువును పెంచాలని ఎమ్మెల్యేలు ముక్త కంఠంతో కోరారు. ఈ అంశాలపై లిమంత్రి నారాయణ స్పందించి ప్రసంగిస్తూ..లి ముఖ్య మంత్రివర్యులుతో సంప్రదించి పంటల భీమా గడువును పెంచేందుకు ప్రయత్నిస్తామన్నారు. దశలవారీగా నిధులు సమ కూర్చుంటూ సమస్యలను పరిష్క రించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వ్యవసాయ, జలవనరుల శాఖ పూర్తి సమన్వయాన్ని వహించి పంటలను కాపాడాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన, జలవ నరులు, గ్రామీణ నీటి సరఫరా-పారిశుధ్యం, వైద్య ఆరోగ్యం మరియు మత్స్య శాఖల పురోగతి పై ప్రత్యేక సమీక్ష జరిపారు. జిల్లాలో జరుగు తున్న అభివృద్ధి మరియు మౌలిక వసతుల రహదారులు, తాగునీరు మొదలైన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని, నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడరాదని స్పష్టం చేశారు. పింఛన్లు వివిధ సంక్షేమ పథకాలు, గృహ నిర్మాణం,ఆరోగ్య భద్రత తదితర పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా నిరంతరం క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు, పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే వినతులు, సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి,సమయపాలనతో నాణ్యమైన పరిష్కారం చూపాలని తేల్చిచెప్పా రు. జిల్లా సమగ్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అధికార యంత్రాంగం నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటు లో ఉంటూ బాధ్యతా యుతంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి పి.నారా యణ అధికారులకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర మాట్లాడుతూ.. ఎల్ ని నో ప్రభావాన్ని ఎదుర్కొనే దిశగా ఏలేరు ఆయకట్టుకు విడతల వారీగా సాగునీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. శాసనసభ్యులు సూచించిన త్రాగు,సాగు నీటి ఎద్దడి సమస్యలను నివారించేందుకు పక్కా ప్రణాళికతో కార్యాచరణ చేపట్టామన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా పెండింగ్ పనులను పూర్తి చేసి పుష్కలంగా త్రాగునీరు సరఫరా చేస్తామన్నా రు. పెండింగ్ లో ఉన్న ఇండ్ల స్థలాలు అర్హులైన వారికి ఇచ్చేందుకు కమిటీని నియమించి క్షేత్రస్థాయిలో విచారణ చేయనున్నట్లు తెలిపారు.వి బి జి రామ్ జి ద్వారా పిఠాపురంనియోజక వర్గంలో పుంత రోడ్లు ఏర్పాటు కు చర్యలు చేపడతామన్నారు.కరెంటు డ్రైనేజీ సమస్యలు త్రాగునీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏపీఐఐసీసీ కింద పరిశ్రమల స్థాపన కొరకు కేటాయించిన భూముల్లో పరిశ్రమలు స్థాపించని మూడు సంవత్సరాలు పైబడిన వారికి నోటీసులు ఇవ్వాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇతర ప్రభుత్వ పథకాలకు సంబంధించి అవగాహన కల్పించేందుకు కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. జి జి హెచ్ లో కార్డియాలజిస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డి ఆర్ సి లో ప్రస్తావించిన అంశాలపై సంబంధిత శాఖల వారీగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ యనమల దివ్య, ఎమ్మెల్సీ పేరాభక్తుల రాజశేఖరశీ, మాజీ ఎమ్మెల్యే పి. దొరబాబు డి సి సి బి చైర్మన్ తుమ్మల రామ స్వామి, ఆర్డీవోలు జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంకొండలో గోమాత పూజోత్సవం

**ఉమ్మడి చిత్తూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 14(సిటిజన్ టైమ్స్)**

అన్నమయ్య జిల్లా గుర్రంకొండలో హిందువులు గోమాత కు ఘనంగా పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం తొలి శుక్రవారం రోజు గుర్రంకొండ కొత్తపేట వీధిలోని శ్రీపోలేరమ్మ దేవస్థానం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. హిందూ మహిళలు భక్తి శ్రద్ధలతో గోమాత కు పూజలు నిర్వహించారు. గోమాత కు ఫలహారం సమర్పించు కొన్నారు. నిర్వాహకులు పూజకు విచ్చేసిన మహిళలకు పసుపు, కుంకుమ, గాజులు, తాంబూలం అందించి సత్కరించారు.



# వైభవంగా శ్రీ గనికమ్మ తల్లి వార్షికోత్సవం



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

శ్రీ గనికమ్మ అమ్మవారి 21 వార్షికోత్సవం వైభవంగా జరిగింది.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వంటెద్దు వారి వీధిలో శ్రీ గనికమ్మ అమ్మవారి ఆలయ 21వ వార్షికోత్సవం ఎంతో ఘనంగా జరుగింది. తిరుమల తిరుపతి దేవస్థానం శైవాగమన పండితులు అల్లవరపు సుబ్రహ్మణ్యం దీక్షిత అవధానులు చే అమ్మవారి సన్నిధిలో ఉదయం నుండి శ్రీవిఘ్నేశ్వరపూజ ,పుణ్యా వచనం, పంచగవ్యం, అమ్మవారికి పంచామృతములతో, నవరసాలతో, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, శ్రీ దుర్గా సూక్తం, మూలమంత్ర శాంతి హోమములు, శ్రీ గనికమ్మ అమ్మవారికి విశేష కుంకుమ పూజ జరిగినవి.అనంతరం అమ్మవారి సన్నిధిలో ఉదయం 11 గంటల నుండి అన్న సమారాధన కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. వేలాదిగా భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నవారిలో ఛాంబర్ చైర్మన్ కల్వకొలను తాతజీ, మాజీ మున్సిపల్ చైర్మన్స్ నల్లా విష్ణు, చిక్కాల గణేష్, బీజేపీ నాయకులు యాళ్ల దొరబాబు, బీవీసీ అక్షర్ కరెస్పాండంట్ బోనం సతీష్, వంటెద్దు బాబీ, వైస్సార్సీపీ కార్యదర్శి వంటెద్దు వెంకన్నాయుడు, ఆకుల నాగేశ్వరావు, అన్నవరపు ఈశ్వర్రావు, వంటెద్దు ప్రసాద్, యల్లమిల్లి రాజు,పుచ్చల వీరబాబు, వంటెద్దు నాగేశ్వరావు, కుంచనపల్లి వెంకట్రావు, జనసేన నాయకులు నల్లా శ్రీధర్,ఏడిద శ్రీను, కలవకొలను ఉమ తదితరులు పాల్గొన్నారు. ఈ వర్షకోత్సవ కార్యక్రమం జయప్రదంగా జరగడానికి సహకరించిన వారందరికీ శ్రీ గనికమ్మ అమ్మవారి సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలిపిరు.

# ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించిన కొణిదల



**రామచంద్రాపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదెల ద్రాక్షారామ మాణిక్యంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. వారికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆలయ సహాయ కమిషనర్ కార్య నిర్వాహణాధికారిని అల్లు వెంకట దుర్గా భవాని ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటం, ప్రసాదం అంద చేసి ఉన్నారు. వీరి వెంట రామచంద్రపురం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు..

# అమలాపురం అభివృద్ధికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్

### అన్నా క్యాంటీన్ నిర్వహణలో జిల్లాలోనే నెంబర్ వన్ స్థానం–తాగునీరు, శానిటేషన్, విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి

### పట్టణ సమస్యల పరిష్కారానికి 'కమాండ్ కంట్రోల్' నంబర్ విడుదల



అమలాపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14

పట్టణాన్ని సమగ్ర మాస్టర్ ప్లాన్‌తో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని, ప్రజలకు మెరుగైన పాలన అందించడమే తమ లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనంద రావు స్పష్టం చేశారు. విద్యుత్, తాగునీరు, శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన అన్నా క్యాంటీన్ల నిర్వహణలో అమలాపురం జిల్లాలోనే నెంబర్ వన్ స్థానంలో నిలవగా, రాష్ట్ర స్థాయిలో 52వ స్థానంలో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా దేశవ్యాప్త ప్రతిష్టాత్మక స్కాచ్ అవార్డు పోటీల్లో పాల్గొన్నామని, ఫైనల్స్‌లో మనకు గుర్తింపు దక్కడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దాదాపు 30 టన్నుల వ్యర్థాల నిర్వహణ, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కోసం భూ కేటాయింపులు కూడా పూర్తవుతున్నాయని వెల్లడించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క లీటరు నీటిని కూడా సరిగ్గా శుద్ధి చేయకపోవడం వల్లే పట్టణంలో 25 వార్డుల్లోని 45 ప్రాంతాల్లో పైప్‌లైన్ ద్వారా నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. పట్టణ ప్రజల అవసరాలకు రోజుకు దాదాపు కోటి లీటర్ల నీటిని శుద్ధి చేసి సరఫరా చేయాల్సి ఉంది. ప్రస్తుతం 44 లక్షల లీటర్ల నీటి శుద్ధి జరుగుతుండగా, మిగిలిన 90 లక్షల లీటర్ల నీటిని శుద్ధి చేయడానికి రూ. 30 కోట్ల నుంచి రూ. 50 కోట్ల వరకు నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. పట్టణాభివృద్ధికి నిధుల కొరత లేకుండా చూస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ.50 లక్షలు,?ఫైనాన్స్ కమిటీ నిధులు రూ.2 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు.

**శానిటేషన్‌పై నిఘా -- 'కమాండ్ కంట్రోల్' ఏర్పాటు**

పట్టణంలో శానిటేషన్ ప్రక్రియ పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రజల కోసం ఫిర్యాదు నంబర్ ఏర్పాటు చేస్తున్నామని,పట్టణంలో పారిశుధ్యం, విద్యుత్, తాగునీటి సమస్యలు ఉంటే ప్రజలు వెంటనే 8978887145 నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మున్సిపల్ కమిషనర్ నిర్మల కుమార్, పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, జనసేన నాయకులు ఏడిద శ్రీను పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో సహాయనిధి కొండంత అండ

### 198 మంది లబ్ధిదారులకు రూ.1.47 కోట్లకు పైగా సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు



అమలాపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14

పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు .... తీవ్ర ఆరోగ్య సమస్యలతో వైద్య సహాయం పొందుతున్న 198 మంది లబ్ధిదారులకు మొత్తం,రూ.1,47,24,287/- (కోటి 47 లక్షల 24 వేల 287 రూపాయలు) విలువైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ...పేద ప్రజల కష్టాలను, వారి ఆరోగ్య అత్యవసర పరిస్థితులను గుర్తించి ఆదుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం ముందుంటారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోనూ పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ద్వారా కొండంత అండగా నిలుస్తున్నారు. లక్షలాది రూపాయల వైద్య ఖర్చులతో కృంగిపోతున్న కుటుంబాలకు ఈ నిధి కొండంత భరోసానిస్తోందని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం చంద్రబాబు నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో వైద్య సాయం, సంక్షేమ ఫలాలు అందించడానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే ఆనందరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి ముఖ్య నాయకులు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల హర్ ఘర్ తిరంగా ర్యాలీ

### ప్రిన్సిపాల్ : డా. వి. నరసింహ స్వామి

అమలాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల 80 వ భారత స్వాతంత్ర్య దినోత్సవం ను పురస్కరించుకొని కళాశాల లో విద్యార్థులు హరఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారని ప్రిన్సిపాల్ డా విన్నా నరసింహ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన స్వాతంత్ర్య నంతర భారతా వనిలో మహిళా సాధికారత అనే వ్యాస రచన లో వై.అపర్ణా లక్ష్మి, కే .సౌమ్య లక్ష్మి, పి. గౌతమీ,బి.ఎస్సీ, వరుసగా ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలను, ఎలుక్యూషన్ లో పి. సంయుక్త, బి. బేబీ, బి. కిరణ్మయి, వై. ధనలక్ష్మి లు ప్రధమ, ద్వితీయ,తృతీయ స్థానాలను, డ్రాయింగ్ పోటీలో ఏ. ఎల్. రాజేశ్వరి, వై అపర్ణా లక్ష్మి, బి కీరణ్మయి, జి. తేజస్వి లు ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారాని ప్రిన్సిపాల్ నరసింహ స్వామి తెలిపారు. విరందరికి రేపు ఉదయం జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో బహుమతులు అందిస్తామని, ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డా,కృష్ణమూర్తి, అధ్యాపకులు డా. బాల స్వామి, డా. చంద్ర బోస్, డా. కరుణశ్రీ, శైలజ, మురళీకృష్ణ లు పాల్గొన్నారని ప్రిన్సిపాల్ నరసింహ స్వామి తెలిపారు.




## జనసేన పార్టీ నాయకులకు, శ్రేణులకు విజ్ఞప్తి



మంగళగిరి: (సిటిజన్ టైమ్స్): ఆగస్టు; 14:

సోషల్ మీడియా వేదికగా విభిన్నమైన విషయాల పట్ల మాట్లాడే సమయంలో, పోస్టులు చేసేటప్పుడు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వాడే భాష, భావ వ్యక్తీకరణ విషయంలో పరిధి దాటవద్దని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. అనవసర విషయాలపై ఇష్టానుసారం భాషను ఉపయోగించి మాట్లాడటం సరికాదని స్పష్టం చేశారు. ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియాలో మాట్లాడే సమయంలో జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు కచ్చితంగా పార్టీ నిర్దేశించిన మార్గ దర్శకాలు పాటించాలి. వ్యక్తిగత విషయాలు, వ్యక్తిగత దూషణల జోలికి వెళ్లవద్దు. పార్టీల సిద్ధాంతాలు , మార్గ దర్శకాలకి అనుగుణంగా స్పందించాలి. ఏదైనా విషయం మీద మాట్లాడే సమయంలో ఆవేశాలకు లోను కావద్దు. అసభ్య పదజాలాన్ని వాడవద్దు. మహిళలను గౌరవించి మాట్లాడాలి. పార్టీ అంతర్గత అంశాల పట్ల సోషల్ మీడియా వేదికగా ఇష్టానుసారం మాట్లాడరాదు. పార్టీ భావజాలాన్ని కించపరిచేలా మాట్లాడే వారిని పార్టీ ఉపేక్షించదు. పార్టీ క్రమశిక్షణకి విఘాతం కలిగించేలా, జనసైనికుల్ని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసే వారిపై జాగ్రత్తగా ఉండండి. వారి ప్రభావానికి లోను కావొద్దు. కూటమి ప్రభుత్వ స్ఫూర్తిని నిలబెట్టేలా మాట్లాడాలి. రాజకీయ శత్రువుల సోషల్ మీడియా ప్రచార వలలో పడొద్దు. పార్టీలో అంతర్గత విభేదాలు సృష్టించే కుట్రలను తిప్పికొట్టాలి. పార్టీ అభ్యున్నతి, పార్టీ కోసం కష్టించి పనిచేసే జన సైనికులు, వీర మహిళల సంక్షేమం ఎల్లప్పుడూ అధ్యక్షుల వారి దృష్టిలో ఉంటుంది. సోషల్ మీడియాలో రకరకాల విష ప్రచారాలను తిప్పి కొట్టండి.

## బి వి సి ఇ ఘన విజయం - జాతీయ స్థాయికి ఎంపిక



అల్లవరం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14

ఓడలరేవు,స్థానిక బోనం వెంకట చలమయ్య ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్), ఓడలరేవుకు చెందిన విద్యార్థులు బెంగళూరులో నిర్వహించిన జాతీయ ఆర్థిక నైపుణ్యాల క్విజ్ సౌత్ ఇండియా జోన్ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కళాశాలకు చెందిన జామి యోగేంద్ర, పోలిరెడ్డి సాయి తేజ సౌత్ ఇండియా జోన్ స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. బెంగళూరులో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక పోటీలలో దేశంలోని దక్షిణ భారత రాష్ట్రాల నుంచి పాల్గొన్న విద్యార్థులందరితో పోటీపడి ఈ ఘనతను సాధించడం విశేషం. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జీవీఎన్ ఎస్ఆర్ రత్నాకర రావు మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన ఈ విజయాన్ని అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు వివిధ పోటీ పరీక్షలు, క్విజ్‌లు, సహపాఠ్య కార్యక్రమాలలో రాణించడం బి వి సిఇ అందిస్తున్న సమగ్ర విద్యకు నిదర్శనమని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందించిన డా. శ్రీపాద రామకృష్ణను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ ఒ కరస్పాండెంట్ బోనం కనకయ్య, చైర్‌పర్సన్ డా. బోనం కనక దుర్గ, వైస్ ప్రిన్సిపాల్ డా.ఆకుల ప్రవీణ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వై ఆర్ వి ప్రసాద్ విద్యార్థులను అభినందించారు. వివిధ విభాగాధిపతులు డా. హనుమంతు, డా. శ్రీకాంత్, డా.నవీన్ శ్రీనివాస్, డా.. శరణ్ కుమార్, డా.మూర్తి, రామకృష్ణ, దుర్గామాధురి ఇతర అధ్యాపకులు విద్యార్థులను అభినందిస్తూ, జాతీయ స్థాయిలోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. బివిసిఇ విద్యార్థుల ఈ విజయం కళాశాల విద్యా ప్రమాణాలకు, అధ్యాపకుల మార్గదర్శకత్వానికి విద్యార్థుల ప్రతిభకు ప్రతీకగా నిలిచిందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



అమలాపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అమలాపురం పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీని ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో సర్ సీవీ రామన్ స్కూల్ నుంచి గడియార స్తంభం వరకు, అక్కడి నుంచి తిరిగి సర్ సీవీ రామన్ స్కూల్ వరకు ర్యాలీ కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు దేశభక్తి నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్, జిల్లా ఇంచార్జి కారంకి శ్రీనివాస్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తమలంపూడి రామకృష్ణారెడ్డి,యాళ్ల దొరబాబు పాలూరి సత్యానందం పాల్గొని మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటడమే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రతి ఒక్కరూ జాతీయ జెండా పట్ల గౌరవాన్ని చాటుతూ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. సుమారు 300 అడుగులు పొడవు ఉన్న జాతీయ జెండా తో స్కూల్ విద్యార్థులు చేసిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ, జిల్లా, మండల స్థాయి నాయకులు, యువమోర్చా నాయకులు,కార్యకర్తలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సైకిల్ ర్యాలీ



ఐ.పోలవరం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ఐ. పోలవరం మండలంలో సైకిల్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఐ. పోలవరం మండల ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీలో జాతీయ జెండాలను చేతబూని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, ఐ.పోలవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు ,ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ ,కాకర్లపూడి రాజేష్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ.




మదనపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 14, సిటిజన్ టైమ్స్.

వందేమాతర గేయానికి 150 సంవత్సరాలు పూర్తవుతున్న శుభసందర్భంగా మరియు దేశం 80వ స్వతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ )ఆధ్వర్యంలో పీలేరు పట్టణంలో అత్యంత భారీగా ఉత్సాహభరితంగా 'తిరంగా ర్యాలీ' నిర్వహించారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి ఏబీవీపీ జాతీయ కార్యవాహక సభ్యులు, తిరుపతి విభాగ్ ప్రముఖ్ డాక్టర్ లెఫ్టినెంట్ వెంకటరమణయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. పీలేరు నగరానికి చేరుకున్న ఆయన, విద్యార్థులు చేపట్టిన తిరంగా ర్యాలీలో స్వయంగా పాల్గొని యువతలో దేశభక్తిని, ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో డాక్టర్ లెఫ్టినెంట్ వెంకటరమణయ్య విద్యార్థులను ఉద్దేశించి చేసిన ప్రసంగం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ఆయన మాట్లాడుతూ... "మన దేశ జాతీయ పతాకాన్ని కేవలం ఆగస్టు 15 లేదా గణతంత్ర దినోత్సవం నాడు మాత్రమే ఎగరేయడం సరికాదు. ప్రతి రోజు మన గుండెల్లో దేశభక్తి ఉండాలి. మిగతా రోజుల్లో కూడా దేశం కోసం మనం బాధ్యతగా పని చేయాలి. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా వచ్చిన ఈ స్వతంత్రాన్ని మనం సక్రమంగా ఉపయోగించుకుంటూ దేశ అభివృద్ధికి పాటుపడాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థులు మరియు యువకులు పాల్గొని జయప్రదం చేశారు.

## మాజీ సైనికులకు గుర్తింపు ఏదీ?

### జాతీయ పతాకావిష్కరణకు ఆహ్వానించకపోవడంపై ఆవేదన

సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ ఆగస్ట్ 14

నాగర్‌కర్నూల్ జిల్లా లో దేశ రక్షణ కోసం సేవలందించిన మాజీ సైనికులను జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలకు ఆహ్వానించకపోవడంపై మాజీ సైనికులు ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి చెందిన మాజీ సైనికుడు డి. వెంకటయ్య మాట్లాడుతూ... గతంలో స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకలకు మాజీ సైనికులను ప్రత్యేకంగా ఆహ్వానించి, జిల్లా, డివిజన్, మండల స్థాయిలో అధికారులు సన్మానించేవారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం మాజీ సైనికులను అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. దేశ రక్షణ కోసం తమ జీవితాలను త్యాగం చేసిన వారికి కనీస గౌరవం ఇవ్వకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ పర్వదినాల్లోనైనా మాజీ సైనికులను ప్రత్యేకంగా ఆహ్వానించి గౌరవించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారులు మాజీ సైనికులకు తగిన గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ రక్షణలో సేవలందించిన మాజీ సైనికుల సమస్యలను అధికారులు గుర్తించి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు.



# నేటి యువతలో దేశభక్తి భావం ఉప్పొంగేలా..

**– జిల్లా కలెక్టర్ రాజాబాబు**



**ఒంగోలు సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను దేశ సమైక్యతను, దేశభక్తి భావం నేటి యువతకు తెలిపే విధంగా 80 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. రాజబాబు వెల్లడించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పచ్చదనం పెంపొందించడం భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి రాజబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ తదితరులుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల పదో తారీకు నుంచి 15వ తారీకు వరకు 80 వ స్వాతంత్ర దినోత్సవశీ సందర్భంగా పలు కార్యక్రమాలు సెల్ఫీ వీడియోలు తీయడం, వికసిత్ భారత్, తిరంగా ర్యాలీ,వివిధ కార్యక్రమాలను చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగిరే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, జాతీయత భావం, దేశభక్తి భావం సమైక్యతను చాటి చెప్పే విధంగా ర్యాలీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటి చెట్టు పెరిగే విధంగా వారి ఆశయాలకు అనుగుణంగా సాధన చేయాలి అనవసరం ఉందన్నారు. దేశభక్తి భావాలు ప్రతి ఒక్కరిలో ఇనుమడింప చేసే విధంగా స్వయంగా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ మండల స్థాయిలో కూడా పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి వినోద్ కుమార్, సోషల్ ఫారెస్ట్ అధికారి రాజశేఖర్ రావు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీల్లో ఎమ్ ఎన్ అండ్ డీకే విద్యార్థులకు ప్రథమ బహుమతి




**పుల్లల చెరువు, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పుల్లలచెరువులోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఎమ్ ఎన్ అండ్ డీకే హైస్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు.మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో ఎమ్ ఎన్ అండ్ డీకే విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు.ఈ సందర్భంగా ఎంఈఓ వెంకట భాస్కర్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు.అనంతరం ఎమ్ ఎన్ అండ్ డీకే హైస్కూల్‌ను సందర్శించి విద్యాబోధన, వసతులను పరిశీలించారు. పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ వేముల వీరయ్య, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ ,ఉపాధ్యాయులు, సిబ్బందిని అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు.

# ఎయిడ్స్ పై అవగాహన



**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

గిద్దలూరు పట్టణం లోని గాంధీ బొమ్మ సెంటర్ నందు 14 ఆగస్టు ఎయిడ్స్ పై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ యూత్ డే సందర్భంగా ఈనెల 12వ తేదీ నుంచి అక్టోబర్ 12వ తేదీ వరకు చేపడుతున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కళాజాత బృందం ద్వారా ప్రజలకు ఆకట్టుకునే రీతిలో ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు పాటల, నాటికలు ప్రదర్శనల ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై వ్యాప్తి నివారణ చర్యలు తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యాధిపై ఉన్న అపోహలపై ప్రజలకు వివరించారు గాంధీ బొమ్మ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు ఆసక్తిగా తిలకించారు అవసరమైన వారికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించినట్లు సిబ్బంది తెలిపారు ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స్ పై సరైన అవగాహన కలిగి ఉండాలని అపోహలకు గురికాకుండా అవసరమైన సమయంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఓ ఆర్ డబ్ల్యూ వై. దుర్గ భవాని డి.సునీత ఎం. శైలజ.కళాజాత బృందం సభ్యులు.గ్రామ ప్రజలు సి ఎస్ సి చంద్రావతి ఓ ఆర్ డబ్ల్యూ పి.రిబ్కా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గంతో అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి మరింత ప్రాధాన్యతలి





**అయినవిల్లి సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం, అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గ చైర్మన్, సభ్యులతో పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన చైర్మన్ విళ్ల సూరయ్య కాపు , పాలకవర్గ సభ్యులు ఆలయ నియమ నిబంధనలను పాటిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల విషయంలో సమష్టిగా నిర్ణయాలు తీసుకుని ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి గ్రామంలో ఆలయాల అభివృద్ధితో పాటు నూతన ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో కూడా సుమారు రూ.7 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ నిర్మాణాలు, భక్తుల సౌకర్యాల కల్పనతో పాటు భోజనశాల నిర్మాణం వంటి పనులు చేపడుతున్నామని, భవిష్యత్తులో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన వసతులు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఆలయాల పవిత్రతను కాపాడుతూ, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఆలయ పాలకవర్గ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మలికిపురం ఏఎఫ్ డి టి విద్యా సంస్థలను ప్రభుత్వంలో విలీనం చేయాలని ఎమ్మెల్యే కి వినతి

## కోర్టు కేసుల పరిష్కారానికి కృషి చేస్తానన్న దేవ వరప్రసాద్




**మల్కిపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

మలికిపురంలోని ఏ ఎఫ్ డి .టీ . విద్యా సంస్థలపై కొనసాగుతున్న న్యాయ వివాదాలను పరిష్కరించి, ఆ సంస్థలను ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలని కోరుతూ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, సిబ్బంది స్థానిక ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఏ ఎఫ్ డి టి . హై స్కూల్, అండ్ జూనియర్ కళాశాల, ఎమ్ వి ఎన్ అండ్ ఆర్ వి ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు, సంస్థ యాజమాన్య సభ్యులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ ఎంతో పేరు ప్రఖ్యాతులు కలిగిన ఈ విద్యా సంస్థలు నేడు కోర్టు కేసుల కారణంగా ప్రభుత్వంలో విలీనమయ్యే ప్రక్రియ నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల సంస్థలో పనిచేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కోర్టు కేసులను త్వరగా పరిష్కరించి, ఈ విద్యా సంస్థలను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ వినతికి స్పందిస్తూ ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ ఈ విద్యా సంస్థల కోర్టు కేసులపై తనకు సంపూర్ణ అవగాహన ఉందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి తో చర్చించి త్వరలో ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చైర్మన్ రుద్రరాజు పద్మరాజు, కరస్పాండెంట్ మంగెన వేంకట సత్యనారాయణ మూర్తి, అధ్యాపకులు, ఏ ఎఫ్ డి టి పరిరక్షణ సమితి సభ్యులు గుబ్బల బాబ్జి, పోలిశెట్టి గణేశ్, భూపతి అజయ్ కుమార్, రాపాక మహేష్, తాడి రవీంద్ర, నక్కా సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ ఆధ్వర్యంలో సంక్షేమం అభివృద్ధి ప్రచారం



**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం డోర్ టు డోర్ కార్యక్రమం అంతర్వేదికర గ్రామంలో యూనిట్ ఇన్చార్జ్ పోతురాజు కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. సంక్షేమ పథకాలు గురించి అభివృద్ధి గురించి ప్రజలకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దాసరి వాసు, దాసరి ఆంజనేయులు, ఆడ బాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ద్రాక్షారామ లో కొణిదల అన్నా కి ఘన స్వాగతం



**రామచంద్రాపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కి,ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబా సమేత భీమేశ్వర స్వామి వారి సన్నిధికి విచ్చేసిన సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన పార్టీ తరఫున రామచంద్రపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానం పలికారు !

# హర్ ఘర్ తిరంగా ర్యాలీ విజయవంతం




**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటిచెప్పే ఉద్దేశంతో నిర్వహించిన “హర్ ఘర్ తిరంగా”లి ర్యాలీ ముమ్మిడివరంలో బిజెపి టౌన్ మండలం అధ్యక్షులు సన్నిధిరాజు వీరభద్ర శర్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. తారా జూనియర్ కళాశాల విద్యార్థులు,బీజేపీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. తారా జూనియర్ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో జాతీయ జెండాలను చేతబూని ర్యాలీలో పాల్గొని దేశభక్తి నినాదాలతో ప్రజల్లో స్ఫూర్తిని నింపారు. ర్యాలీ ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, లి“తిరంగా కేవలం ఒక జెండా మాత్రమే కాదు, అది మన దేశ గౌరవం, ఐక్యత, త్యాగాలకు ప్రతీక. ప్రతి భారతీయుడిలో దేశభక్తి భావనను మరింత బలోపేతం చేయడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లక్ష్యం”లి అని అన్నారు. ఈ ర్యాలీలో తారా జూనియర్ కాలేజీ విద్యార్థులతో పాటు జిల్లా బిజెపి కోశాధికారి గ్రంధి సూర్యనారాయణ, గుప్త (నానాజీ), ముమ్మిడివరం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గొల్లకోటి వెంకటరెడ్డి, హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్ గనిశెట్టి వెంకటేశ్వరరావు (బాబీ మాస్టర్) ముమ్మిడివరం టౌన్ ప్రధాన కార్యదర్శులు జనిపెళ్ళ శ్రీనివాసరావు, కొప్పిశెట్టి బాల వెంకట కిషోర్, కార్యదర్శులు దొమ్మేటి బాలరాజు, బసవ శ్రీహరి బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యల దుర్గారావు, బిజెపి సీనియర్ లీడర్ తటవర్తి నాగరాజు రావు, బిజెపి కార్యకర్తలు దశీగుడుబియ్యం శ్రీనివాసరావు, ఉశీదుర్తి శివ బాలయోగి, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ సమస్యలపై వినతి

**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

కోనసీమ జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ ని ,సివిల్ సప్లై అధికారి పి.విజయకుమార్ ని కోనసీమ జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ సమస్యలపై అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ తిరుమల రావు , సెక్రటరీ జువ్వది తాతబాబు, ట్రెజరర్ కుసుమ అనీల్ కుమార్ ,దొరబాబు, ప్రసాద్ , కుసుమ సునీల్ కుమార్ ఇతర డీలర్ ప్రతినిధులు కలిసి యానాం కేంద్ర పాలిత ప్రాంతం నుండి అక్రమంగా రవాణా చేస్తున్న పెట్రోల్ డీజిల్ ఆయిల్ వలన కోనసీమ జిల్లాలో ఉన్న పెట్రోల్ బంక్ ల మనుగడ సాధ్యం కాదని వెంటనే తగిన చర్యలు తీసుకొని యానాం ఆయిల్ అక్రమ రవాణా అరికట్టవలసిందిగా యానాం లో ప్రతి పెట్రోల్ బంక్ కు “కోటా” పద్ధతి లో ఆయిల్ సప్లై ఇవ్వవలసిందిగా చర్యలు తీసుకోవాలని, కన్స్యూమర్ బంక్ ల అక్రమ ఆయిల్ రవాణా అరికట్టవలసినదిగా ఒక వినతి పత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి కార్యకర్తలు సంసిద్ధం కావాలి

## బిజెపి రాష్ట్ర నాయకులు యశ్వంత్

**పొదిలి, సిటిజన్ టైమ్స్ ఆగస్టు 14**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి నాయకులు, కార్యకర్తలు సంసిద్ధం కావాలని రాష్ట్ర బిజెపి నాయకులు, గుంటూరు పొగాకు బోర్డు సిహెచ్ యశ్వంత్ కోరారు. శుక్రవారం నాడు పొదిలి పట్టణంలోని ఎన్జీవో భవన్ లో జరిగిన మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం అన్ని విధాల ముందుకు సాగుతుందని ఆయన వివరించారు. భారతీయ జనతా పార్టీ గ్రామస్థాయి నుండి పటిష్టపరిచే విధంగా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి, జిల్లా బిజెపి అధ్యక్షులు పివి కృష్ణారావు, జిల్లా బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ ఖాదర్ భాష, జిల్లా బిజెపి నాయకులు ఎం శివ ప్రసాద్, ఎన్ శ్రీనివాసరెడ్డి, కే పిచ్చయ్య, దోర్నాల రమణారెడ్డి, ఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 'మిర్జాపూర్ ది మూవీ'.. థియేటర్లలో గ్యాంగ్‌స్టర్ డ్రామా రీసౌండ్



శృతి హాసన్ సహజమైన గ్లామర్ అందరి దృష్టిని ఆకర్షించింది




ఓటీటీలో గొప్ప ఆదరణ పొందిన సిరీస్ ని థియేటర్లలో విడుదల చేయాలనే ఆలోచన సరైనదేనా? అంటే గతానుభవాలకు భిన్నంగా మిర్జాపూర్ గ్యాంగ్ స్టర్ డ్రామా విజయం సాధిస్తుందని అభిమానులు భావిస్తున్నారు. నిజానికి మిర్జాపూర్ అభిమానుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న -మిర్జాపూర్ ది మూవీ- ట్రైలర్ విడుదలవుతూనే సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఓటీటీ వేదికగా దేశవ్యాప్తంగా అపూర్వ ఆదరణ పొందిన ఈ సిరీస్ ఇప్పుడు మరింత వైలెంట్‌గా వెండితెరపైకి వస్తోంది. మిర్జాపూర్ సింహాసనం కోసం జరిగే అదే రక్తసిక్తం, పాత పాత్రలతో పాటు కొత్త శక్తుల రాకతో ఈసారి వెండితెరపై మరింత భారీగా స్ట్రైక్ అయ్యేలా కనిపిస్తోందని ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఈ చిత్రంలో పంకజ్ త్రిపాఠి నటించిన కాలీన్ భయ్యా తన శాంత స్వభావాన్ని కాపాడుకుంటూనే.. అవసరమైనప్పుడు ఎంత క్రూరంగా మారగలడో మరోసారి చూపించబోతున్నారు. ఇక అభిమానుల అభిమాన పాత్ర మున్నా భయ్యా (దివ్యేందు) అదే మాస్ ఎనర్జీతో.. తన ముందర ఎవరైనా ఎదిరిస్తే బూతులతో విరుచుకుపడే వైఖరితో రీ-ఎంట్రీ ఇచ్చాడు. ట్రైలర్‌లో రాజకీయనాయకుడితో సాగే సన్నివేశం మున్నా మార్క్ క్యారెక్టరైజేషన్‌కు అద్దం పడుతోంది. వీరితో పాటు గుడ్డు, బాబ్లూల ప్రయాణం మొదటి నుండి సరికొత్తగా ఆవిష్కరించబడబోతోంది. అంతేకాకుండా, గొంతులు కోసే కంపౌండర్ పాత్ర కూడా ఈసారి మళ్లీ థియేటర్లలో రచ్చ చేయనుంది. అయితే ఈ ట్రైలర్‌లో అందరి దృష్టినీ ఆకర్షించి ప్రత్యేకంగా నిలిచింది మాత్రం రవికిషన్ పాత్రే! ఈ బలమైన గ్యాంగ్‌స్టర్ డ్రామాకు రవికిషన్ చేరిక ఒక ప్రధాన బలంగా మారింది. స్క్రీన్‌పై విలనిజంతో భయపెడుతూనే.. తన నవ్వు పూయించే డైలాగ్ టైమింగ్‌తో ప్రేక్షకులను మెప్పించడానికి ఆయన సిద్ధమయ్యారు. సిరీస్‌లోని హింస, రా రకమైన కంటెంట్‌ను సినిమాల్లో ఎక్కడా తగ్గించకుండా మేకర్స్ అలాగే కొనసాగించడంతో షో ప్రియులకు బిగ్ స్క్రీన్‌పై సంపూర్ణ వినోదం లభించడం ఖాయంగా కనిపిస్తోంది. భారీ తారలు లేకపోవడంతో ఈ చిత్రాన్ని పరిమిత బడ్జెట్‌తోనే రూపొందించినప్పటికీ, సిరీస్‌కు ఉన్న విపరీతమైన క్రేజ్ దృష్ట్యా మొదటి రోజు భారీ ఓపెనింగ్స్ సాధిస్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. అయితే గతంలో ఓటీటీ సిరీస్‌లు సినిమాలుగా మారినప్పుడు బాక్సాఫీస్ వద్ద ఎదురైన చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ అడాప్టేషన్ ఎంతవరకు హిట్ కొడుతుందనే దానిపై విశ్లేషకులు జాగ్రత్తగా అంచనాలు వేస్తున్నారు. ఏది ఏమైనా సెప్టెంబర్ 4న థియేటర్ల వద్ద అభిమానుల కోలాహలం ఏ స్థాయిలో ఉంటుందో చూడాలి.

### ఫ్యాన్స్ రెస్పాన్స్ ఇలా ఉంది: సోషల్ మీడియాలో హంగామా!


'మిర్జాపూర్ ది మూవీ' అఫీషియల్ హిందీ ట్రైలర్ యూట్యూబ్‌లో విడుదలైన క్షణం నుంచే రికార్డు స్థాయి వ్యూస్, కామెంట్లతో సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ముఖ్యంగా 'మున్నా భయ్యా' (దివ్యేందు) పునరాగమనం పై అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన కమ్‌బ్యాక్ కోసమే ఈ సినిమా తీసినట్లుందని కామెంట్స్ చేస్తున్నారు. అలాగే -దేఖ్ రహా హై బినోద్.. సచివ్ జీ ఎలా గుండాగిరీ లైన్‌లోకి వచ్చారో!- అంటూ -పంచాయత్- సిరీస్ రిఫరెన్స్‌లతో మీమర్స్ చేస్తున్న కామెంట్లు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ట్రైలర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రవికిషన్ పాత్రపై కూడా వీక్షకులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ భయాన్ని గొలుపుతూనే వినోదాన్ని అందిస్తుందని, 'పార్ట్ టైమ్ పాలిటీషియన్ - ఫుల్ టైమ్ యాక్టర్' అని నెటిజన్లు అభివర్ణిస్తున్నారు. పంకజ్ త్రిపాఠి-కాలీన్ భయ్యా- గాంభీర్యం, మున్నా భయ్యా మాస్ ఎనర్జీ, రవికిషన్ నటన మేళవింపుతో వచ్చిన ఈ ట్రైలర్ దూసుకెళుతోంది.



వెండి అలంకరణలతో కూడిన దుస్తుల్లో శర్వరీ మెరుపులు - ఆకర్షణీయమైన హుందాతనంతో అలరించిన వైనం

# శ్రీలంకతో టెస్ట్ సిరీస్.. కెప్టెన్ గిల్ కీలక వ్యాఖ్యలు

- డబ్ల్యూటీసీ ఫైనల్ చేరడమే లక్ష్యమన్న గిల్
- డబ్ల్యూటీసీ పట్టికలో ఐదో స్థానంలో ఉన్న భారత్
- బుమ్రా లేకపోయినా పేస్ విభాగంపై కెప్టెన్ విశ్వాసం
- ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌పై గిల్ ప్రత్యేక ప్రశంసలు
- గాలేలో గాలి దిశ కీలకమని గిల్ వ్యాఖ్య



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు చేరడమే తమ ప్రధాన లక్ష్యమని భారత టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పష్టం చేశాడు. శ్రీలంకతో రేపు శనివారం గాలేలో తొలి టెస్టు ప్రారంభం కానుంది. భారత్‌కు ఇది 600వ టెస్టు మ్యాచ్ కావడం విశేషం. గాలే వేదికగా జరిగే 50వ టెస్టు కూడా ఇదే.
ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ ఐదో స్థానంలో ఉంది. వచ్చే తొమ్మిది టెస్టుల్లో దాదాపు ఆరు లేదా ఏడు మ్యాచ్‌లు గెలిస్తే ఫైనల్‌కు చేరే అవకాశాలు మెరుగవుతాయని గిల్ తెలిపాడు. వచ్చే ఏడాది జూన్‌లో లండన్‌లోని ఓవల్ మైదానంలో డబ్ల్యూటీసీ ఫైనల్ జరగనుంది.
కాగా, శ్రీలంక పరిస్థితులకు అలవాటు పడేందుకు భారత జట్టు ముందుగానే అక్కడికి చేరుకుంది. కొలంబోలో శ్రీలంక క్రికెట్ ఎలెవన్ తో సన్నాహక మ్యాచ్ ఆడింది. ఈ అదనపు సమయం ఆటగాళ్లకు పరిస్థితులను అర్థం చేసుకునేందుకు ఉపయోగపడిందని గిల్ చెప్పాడు.
బుమ్రా లేకపోయినా భారత ఫాస్ట్ బౌలింగ్‌పై గిల్ విశ్వాసం వ్యక్తం చేశాడు. ప్రసిద్ధ్ కృష్ణ అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడని ప్రశంసించాడు. గుర్నూర్ బ్రార్
కూడా పాత బంతితో మంచి బౌన్స్ రాబట్టగలడని పేర్కొన్నాడు. శ్రీలంకలో పిచ్ ల నుంచి బౌలర్లకు పెద్దగా సహకారం లభించకపోవచ్చని.. అలాంటి పరిస్థితుల్లో విభిన్న వ్యూహాలతో ఒత్తిడి పెంచాల్సి ఉంటుందని చెప్పాడు.
దేవదత్ పడిక్కల్‌పై కూడా గిల్ ప్రశంసలు కురిపించాడు. గతంలో ఇండియా-ఏ తరఫున శ్రీలంకలో ఆడిన అనుభవం అతడికి ఉపయోగపడుతుందని తెలిపాడు. గాలే లాంటి ఓపెన్ మైదానాల్లో గాలి దిశ బ్యాటింగ్‌పై ప్రభావం చూపుతుందని వివరించాడు.

# బీసీసీఐలో భారీ మార్పులు.. డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా వీవీఎస్ లక్ష్మణ్?

సెప్టెంబర్ ఏజీఎంలో అధికారిక ప్రకటనకు అవకాశం
చీఫ్ సెలక్టర్ అగార్కర్ పదవీకాలంపైనా త్వరలో నిర్ణయం
గతంలో హెడ్ కోచ్ పదవిని తిరస్కరించిన లక్ష్మణ్



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పాలనా వ్యవస్థలో కీలక మార్పులకు రంగం సిద్ధమవుతోంది. భారత మాజీ క్రికెటర్, ప్రస్తుతం బెంగళూరులోని 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' (సీవోఈ) అధిపతిగా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్‌కు పదోన్నతి లభించనుంది. అతడిని 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్' అనే కొత్త, శక్తిమంతమైన పదవిలో నియమించేందుకు బోర్డు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. సెప్టెంబర్‌లో జరగనున్న బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో (ఏజీఎం) దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయి.
ప్రస్తుతం లక్ష్మణ్ సీవోఈ (గతంలో జాతీయ క్రికెట్ అకాడమీ) హెడ్‌గా ఆటగాళ్ల పునరావాసం, శిక్షణ వంటి బాధ్యతలు చూస్తున్నాడు. 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్'గా నియమితులైతే, ఆయన పరిధి మరింత విస్తృతం కానుంది. సీనియర్ పురుషుల, మహిళల జట్ల వ్యూహరచన, జాతీయ సెలక్షన్ కమిటీతో సమన్వయం, జూనియర్ స్థాయి నుంచి సీనియర్ స్థాయి వరకు ఆటగాళ్ల ప్రగతిని పర్యవేక్షించడం వంటి కీలక అధికారాలు ఆయన చేతికి వస్తాయి.
ఇదే సమయంలో, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం కూడా సెప్టెంబర్‌తో ముగియనుంది. ఆయన పదవీకాలాన్ని 2027 జూన్ వరకు పొడిగించాలా? లేక కొత్త వారిని నియమించాలా? అనే అంశంపై కూడా బీసీసీఐ చర్చిస్తోంది. గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని కొత్త కోచింగ్ బృందంతో సమన్వయం కోసం లక్ష్మణ్ లాంటి అనుభవజ్ఞుడి సేవలు అవసరమని బోర్డు భావిస్తున్నట్లు సమాచారం. గతంలో రాహుల్ ద్రవిడ్ తర్వాత టీమిండియా హెడ్ కోచ్ పదవిని చేపట్టాలని బీసీసీఐ కోరినప్పటికీ, లక్ష్మణ్ సున్నితంగా తిరస్కరించాడు. బెంగళూరులోని నూతన సీవోఈ ప్రాజెక్టుపై దృష్టి సారించేందుకే ఆయన ఆ నిర్ణయం తీసుకున్నాడు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు గాడిన పడటంతో, ఆయన అనుభవాన్ని విస్తృత స్థాయిలో ఉపయోగించుకునేందుకు బీసీసీఐ సిద్ధమైంది.

# ఆస్ట్రేలియా గడ్డపై చరిత్ర.. టెస్టు సెంచరీ చేసిన తొలి బంగ్లా బ్యాటర్‌గా తన్జీద్!



ఆస్ట్రేలియా గడ్డపై బంగ్లాదేశ్ క్రికెట్‌లో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. యువ ఓపెనర్ తన్జీద్ హసన్ తమీమ్ చారిత్రక సెంచరీతో అరుదైన ఘనత సాధించాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు అద్భుతమైన శతకం బాదిన తన్జీద్.. కంగారూల గడ్డపై టెస్టుల్లో సెంచరీ చేసిన తొలి బంగ్లాదేశ్ బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. తాను ఆడుతున్న రెండో టెస్టులోనే ఈ 25 ఏళ్ల ఎడమచేతి వాటం బ్యాటర్ ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.
ఈ క్రమంలో 23 ఏళ్ల నాటి రికార్డును తన్జీద్ బద్దలు కొట్టాడు. 2003లో మాజీ ఓపెనర్ హన్నన్ సర్కార్ చేసిన 76 పరుగులే ఇప్పటివరకు ఆస్ట్రేలియాలో ఒక బంగ్లా బ్యాటర్ చేసిన అత్యధిక స్కోరు. దానిని అధిగమిస్తూ తన్జీద్ 190 బంతుల్లో 101 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 8 బౌండరీలు, ఒక భారీ సిక్సర్ ఉన్నాయి. అంతకుముందు తొలి రోజు బంగ్లా పేసర్ హసన్ మహమూద్ (6/55) అద్భుత ప్రదర్శనతో ఆస్ట్రేలియాను కేవలం 198 పరుగులకే ఆలౌట్ చేసిన సంగతి తెలిసిందే. దీనికి సమాధానంగా బరిలోకి దిగిన బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌కు తన్జీద్ వెన్నెముకగా నిలిచాడు. కమిన్స్, స్టార్క్, హేజిల్‌వుడ్, లియాన్‌లతో కూడిన ప్రపంచ స్థాయి ఆస్ట్రేలియా బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొన్నాడు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే రెండో ఓవర్లో లియాన్ బౌలింగ్‌లో జీరో పరుగుల వద్ద క్యాచ్ ఇచ్చి బతికిపోయిన తన్జీద్, ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. మొమినుల్ హక్ (49)తో కలిసి రెండో వికెట్‌కు 102 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. 188 బంతుల్లో తన తొలి టెస్టు సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే, శతకం తర్వాత నాథన్ లియాన్ బౌలింగ్‌లోనే లాంగ్-ఆఫ్‌లో క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. "ఇక్కడికి రావడం ఇదే మొదటిసారి. ఇది నాకు చాలా ప్రత్యేకం. నేను ప్రశాంతంగా ఉంటూ, సాధారణ క్రికెట్ షాట్లు ఆడేందుకు ప్రయత్నించాను" అని తన్జీద్ తెలిపాడు. మొత్తం మీద తన్జీద్ చారిత్రక ఇన్నింగ్స్‌తో బంగ్లాదేశ్ ఈ టెస్టులో పట్టు బిగించింది. ఆస్ట్రేలియాపై చిరస్మరణీయ విజయం సాధించే దిశగా ఆ జట్టు అడుగులు వేస్తోంది.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776